


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 12 జూలై 2025

పేజీలు - 12




# జాడలేని చినుకు!

## ఖరీఫ్ ప్రారంభమై నెలదాటినా కరుణించని వరుణుడు

- సాగు లక్ష్యం 77,475 హెక్టార్లు
- ఇప్పటి వరకు 2,648 హెక్టార్లు
- అదును దాటుతోందని రైతుల్లో మొదలైన ఆందోళన
- కేసీ నీటి విడుదలపై స్పష్టతనివ్వని రాష్ట్ర ప్రభుత్వం
- ఆయకట్టు రైతుల డిమాండ్ పట్టించుకోని సర్కార్
- మరో వారం ఇవే పరిస్థితులు కొనసాగితే ప్రత్యామ్నాయ మరోసారి పంటలే దిక్కు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

జిల్లాలో ఖరీఫ్ సాగు ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతోంది. అన్నదాత ఆకాశంకేసి ఎదురుచూస్తున్నాడు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల దాటిపోయినా నేటికి సరైన వర్షాలు కురవలేదు. ఫలితంగా పంటసాగు ఆశించిన మేర ముందుకు సాగడం లేద. నేటికి కేవలం 3.50 శాతమే పంటలు సాగయ్యాయి. వరుణ దేవుడు ముఖం చాటేయడంతో 77,475 హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో పంటలు సాగుకావాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం 2,648 హెక్టార్లు మాత్రమే సాగైనట్లు తెలుస్తోంది. వర్షాభావ పరిస్థితులు వెంటాడుతుండడంతో మెట్టప్రాంత రైతులు ఆశలు వదులుకునే పరిస్థితి నెలకొంది. ప్రత్యామ్నాయ పంటలే దిక్కయ్యేలా కనిపిస్తున్నాయి. మరోవైపు ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో రాజోలి ఆనకట్టనుంచి 3200 క్యూసెక్కుల నీటిని ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా కుందునదిలోకి వదిలారు. ఈ నీరు కేసీ కెనాల్ ద్వారా ఆయకట్టుకు చేరే అవకాశం ఉంది. దీంతో కేసీ రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. శ్రీశైలంలో తగినంత నీరు ఉండటంతో కేసీకి వెంటనే నీటిని విడుదల చేయాలనే డిమాండ్ ఆయకట్టు రైతాంగం నుంచి వినిపిస్తోంది.

మిగతా 2పేజీలో

### కరువు సీమలోగ్యాస్ క్రూడ్‌ఆయిల్

# నిక్షేపాలు..!

- పొలాలలో ఓఎన్జిసి తవ్వకాలు
- శాటిలైట్ నిర్దేశించిన ప్రాంతాల్లో సర్వేలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కరువుసీమ శుభవార్తవిననుంది రాజుపాళెం మండలంలో భూమిలో దాగివున్న క్రూడ్ ఆయిల్ గ్యాస్ నిక్షపాలపై పాం తంలో శాటిలైట్ నిర్దేశించిన ప్రాంతాల్లో న్యాచురల్ ఆయిల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్జిసి) ఆధ్వర్యంలో పొలాల్లో బోర్ రిగ్గుల వాహనాల ద్వారా తవ్వకాలు జరుపుతోంది సర్వేలు పరిశోధనలు ఇంకా నిర్వహిస్తున్నారు ఓఎన్జిసి నియమించిన అధికారులు

.. మిగతా 2పేజీలో

### విద్య క్రమశిక్షణతోనే

# విద్యార్థుల భవిత



4లో

### గంజాయి పై ప్రత్యేక

# నిఘా

- మత్తును ఉపేక్షించే ప్రసక్తే లేదు - శివార్లలో డ్రోన్ ద్వారా ప్రత్యేక నిఘా
- బెట్టింగ్ గ్యాంబ్లింగ్ మటకా లను ఉపేక్షించం
- క్రైమ్ సమావేశంలో జిల్లా ఎస్పీ హెచ్చరికలు

2లో

### ఇచ్చిన మాటకు కట్టుబడి

# హామీలు అమలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి

2లో

# ఆర్‌బికే సిబ్బంది పైసా వసూలు

3లో

### చంద్రబాబు పాలనంతా

# అబద్ధాలు.. మోసాలే!



**మాజీ డీసీఎం ఎస్.బి.అంజాద్ భాష విమర్శలు**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన మొత్తం అబద్ధాలు.. మోసాలతోనే సాగుతోందని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం కడప నగరంలోని క్యాంప్ కార్యాలయంలో

..మిగతా 2పేజీలో

## చంద్రబాబు పాలనంతా అబద్ధాలు.. మోసాలే!

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.బి.అంజాద్ భాష మాట్లాడుతూ.. సొమ్ము ఒకడిది సోకు ఒకరిది అన్న రీతిలో చంద్రబాబు ప్రవర్తన ఉందన్నారు. పేరెంట్స్ మీటింగ్ లో సీ ఎం హోదాలో చంద్రబాబు మొత్తం అబద్ధాలు చెప్పాడు. తల్లికి వందనం పథకం నారా లోకేష్ మైండ్ నుండి వచ్చిన పథకం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమ్మ ఒడి పథకం తెస్తామని 2014 ఎన్నికల ప్రచారం సమయంలోనే వైఎస్ జగన్ చెప్పారు. 2019 లో అధికారంలోకి వచ్చాక అమ్మఒడి ద్వారా తల్లులకు డబ్బులు అందించారు. ఇచిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ ది అయితే.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకం అయినా గుర్తువస్తుందా? అంటూ ప్రశ్నించారు. వెన్నుపోటు రాజకీయాలు, మోసాలు, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. వైఎస్ జగన్ అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో దర్జాగా చంద్రబాబు పేరెంట్స్ మీటింగ్ పెట్టారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను వైఎస్ జగన్ అభివృద్ధి చేశారు. మన బడి నాడు నేడు పేరుతో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ జగన్ ది. చంద్రబాబు ఏరోజు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారా?.. అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్యా రంగాన్ని ప్రారంభించింది జగన్ కాదా...!

**వైఎస్ జగన్ తెచ్చిన పథకాలను ప్రజలు జీవిత కాలం మర్చిపోరని అంజాద్ భాష చెప్పారు.**

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డం వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, నగర మైనార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ మహమ్మద్ షఫీ,నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్, మైనార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రాయల్ బాబు,రైతు విభాగం నగర అధ్యక్షుడు అశోక్ రెడ్డి, మేధావులు నగర మేధావుల విభాగం అధ్యక్షుడు డాక్టర్ అస్గర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు జిలాన్, అజ్మతుల్లా, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, రహీం తదితరులు ఉన్నారు.

# జాడలేని చినుకు!

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా జూన్ మొదటి వారం నుంచి ఖరీఫ్ పనులు ప్రారంభం అవుతాయి. జూలై 15 వరకు పంటలు సాగుచేసుకునేందుకు అవకాశం ఉంది. అయితే జూన్ నెలలో సాగైన పంటలే ఆశించిన దిగుబడులు వస్తాయని రైతులు గట్టిగా నమ్ముతారు. దీనిని బట్టి చూస్తే పంటల సాగుకు జూన్ మాసం ఎంతో కీలకం. కానీ ప్రస్తుతం జూలై 11 దాటిపోయింది. కానీ ఇంతవరకు పదును వర్షం కురవలేదు. మరో వారం రోజులలోపు సాగుకు అనువైన వర్షాలు పడితేనే ఉపయుక్తంగా ఉంటుంది. అలాకాకుండా ఇదే పరిస్థితులు కొనసాగితే తీవ్ర ఇబ్బందులు తప్పవని, ఆశలు వదలు కోవాల్సిందేనని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఏ దశలోను సాగుకు అవసరమైన వర్షాలు పడలేదు. వాతావరణ హెచ్చరికలు.. మేఘావృతమైన ఆకాశంకేసీ వర్షాలకోసం ఎదురుచూస్తూ రైతులు కాలం వెల్లదీస్తున్నారు. భారీ వర్షం పడేలా కారుమబ్బులు కమ్ముకొంటున్నా.. వరుణ దేవుడు కరుణించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నైరుతి రుతుపవనాల ద్వారా జూన్ నెలలో 68.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 21.8 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. అలాగే జూలై నెలలో 96.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 11 రోజులు గడిచిపోయినా ఇప్పటి వరకు వర్షమే కురవలేదు. దీంతో అదును దాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతులు పొలాలను దుక్కులు దున్ని పంటలు సాగు చేసేందుకు విత్తనంతో సిద్ధంగా ఉన్నారు. నాలుగు చినుకుల కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. కానీ ఫలితం కనిపించడం లేదు. ఫలితంగా రైతుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ ఏడాది కూడ జిల్లా రైతాంగానికి కష్టాలు తప్పేలా లేవు.

**2,648 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగు..**

జిల్లాలోని మెట్టప్రాంతంలో పంటలు అత్యధిక భాగం వర్షంపై ఆధారపడి సాగవుతున్నాయి. అక్కడక్కడ బోర్లు, బావులపై ఆధారపడి సాగు చేస్తారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 77,475 హెక్టార్లలో పంటు సాగవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు వరి, పత్తి, వేరుశనగ, ఇతర ఆహార ధాన్యాలు కలిపి కేవలం 2,648 హెక్టార్లలో పంటలు సాగైనట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే సాగు లక్ష్యాన్ని చేరుకోవడం అధికారులకు ఈ ఏడాది కూడా తలకుమించిన భారమే. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరడంతో కేసీ కాల్వకు త్వరితగతిన నీటిని విడుదల చేయాలని ఆయకట్టు రైతాంగం కోరుతోంది. అయితే ప్రభుత్వం నుంచి స్పందన లేదు. కేసీ నీటిపై జిల్లాలోని మైదుకూరు, ప్రొద్దుటూరు, కడప నియోజక వర్గాల్లో 90వేల ఎకరాల్లో వరి సాగవుతుంది. ఈ నీటి విడుదల కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆందోళన కనిపిస్తోంది.

## కరువు సీమలోగ్యాస్ క్రూడ్‌ఆయిల్ నిక్షేపాలు...!

(మొదటి పేజీ తరువాయి)

సర్వే బృందం ముమ్మరంగా శ్రమిస్తున్నారు భూమిలో దాగి ఉన్న క్రూడ్ ఆయిల్ గ్యాస్ నిక్షేపలపై బోర్ పాయింట్లు వేసి సెన్సార్ ద్వారా వచ్చిన తరంగాలను డెహ్రాడూన్ లోని పరిశోధన కేంద్రానికి పంపిస్తారు త్రీడీ 2డి సర్వేల తర్వాత (ఓఎన్జిసి) తుది దశ సర్వే ను ముమ్మరం చేస్తుంది దీని ఆధారంగా ఫలితాలు వస్తాయనే సమాచారం ఉంది గత మూడు ఐదేళ్లుగా క్రూడ్ ఆయిల్ గ్యాస్ నిక్షేపలపై రాజుపాళెం మండలం లోని పుణ్యక్షేత్రమైనవెల్లాల కేంద్రంగాదద్దనాల, వెంగళాయపల్లె, అర్కటవేముల సోమాపురం తదితర గ్రామాల్లో త్రీడీ సర్వే ను ముమ్మరం చేశారు ఆ తర్వాత మరో మారు2డి సర్వే ద్వారా మరింత సమాచారాన్ని సేకరించారు గతం లోజరిగిన ఈ సర్వేలు ఇక్కడి ప్రజలను ఎంతో ఆసక్తిని నెలకొల్పింది. ఈ సర్వేల ను బట్టి చూస్తే ఓఎన్జిసి భూమిలో దాగి ఉన్న నిక్షేపాల కోసం భారీగా ఖర్చు చేస్తుంది ప్రస్తుత జరుగుతున్న ఈ పరిశోధనలు తుదిదశకు చేరుకుంటున్నాయనే సమాచారం అందుతోంది ప్రస్తుతంఇక్కడి గ్రామాల సమీపంలోపొలాల్లో వేస్తున్న బోర్ పాయింట్లు కేబుల్ సెన్సార్లు ద్వారా జరిగే పరిశోధనలు ప్రజలకు మరింత ఆసక్తిని గొలుపుతోంది ఈ పరిశోధనలో క్రూడ్ ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు కనుగొన్నట్లయితే వెల్ పాయింట్లు ద్వారా భూమిలో దాగి ఉన్న నిక్షపాలను వెలికి తీసి పెట్రోలు డీజిల్ గ్యాస్ గా మార్చుతారు మూడు లేదా నాలుగు చోట్ల వెల్ పాయింట్లు ఏర్పాట్లు చేస్తే రిఫైనరీ



కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి ఈ ప్రాంతంలో క్రూడ్ ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు కనుగొన్నట్లయితే ఓఎన్జిసి ఇక్కడి గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తుంది రోడ్లు ఆసుపత్రులు విద్య ఉపాధి కల్పన తదితర మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి నిధులను అందిస్తుంది ఈ సర్వే ఫలితాల కోసం ఈ ప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

## ఎర్రగుంట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల టౌన్ విద్యుత్ వినియోగదారులందరికీ తెలియజేయడం ఏమనగా శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రియదర్శన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్లలో మెయింటెనెన్స్ వల్ల ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లి రోడ్డు, రాణివనం, వినాయక నగర్, సుందరయ్య నగర్, ప్రొద్దుటూరు రోడ్డు ఎస్టేట్ ఏరియాలలో ఉదయం 8:00నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును కావున ప్రజలందరూ సహకరించాలన్నారు.

# గంజాయి పై ప్రత్యేక నిఘా

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :**

కడప జిల్లాను నిషేధిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు గంజాయిని ఉపే క్షించే ప్రసక్తి లేదని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు, ఈ మేరకు శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు, క్రైమ్ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో పాటు బలమైన హెచ్చరికలు జారీ చేశారు, జిల్లాలో ఎక్కడ కూడా క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్లను ఉపేక్షించకూడదని అటువంటి వాటిపై ఉక్కుపాదంతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, అలాగే ఆయా నగర శివారులలో అనుమానిత ప్రాంతాలలో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు, ఎప్పటికప్పుడు నేరాల నియంత్రణ కోసం ఆధునిక పర్యవేక్షణ పద్ధతిలో నేరాలను కట్టడి చేసేందుకు నేరాలను నిరూపించే దిశగా పోలీసు యంత్రాంగము అప్డేట్ కావాలని సూచనలు ఇచ్చారు, ఇదే క్రమంలో పోలీస్ శాఖ విధుల నిర్వహణలో ఎవరు ఎలాంటి నిర్లక్ష్యాన్ని చూపించిన వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు, శుక్రవారం ఎస్పీ నిర్వహించిన సమావేశానికి జిల్లాలోని పలు సబ్ డివిజన్లోని డిఎస్పీలు సిఐలు, ఎస్సైలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేసులలో విచారణ పురోగతిని తెలుసుకొని తొందరగా పూర్తి చేయాలన్నారు జిల్లాలో అన్నిచోట్ల విద్యాసంస్థల పరిసర ప్రాంతాలలో యూజింగ్ పై అల్లరిమూకలకు ఆకతాయిలకు అవకాశం లేకుండా కట్టుది ట్టమైన గస్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి చోటు లేకుండా పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు, బస్టాండు రైల్వే స్టేషన్లలో లాడ్జిలలో ముమ్మరముగా ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడా లన్నారు, అలాగే ఫ్యాక్షన్ గ్రామాలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు ఆకస్మి కంగా కాటన్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహించి ఆయా గ్రామాలలో పల్లెనిద్ర కార్య క్రమాలు ఏర్పాటు చేయాలన్నారు, తద్వారా చట్టాల పట్ల మరింత విస్తృత కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభావితంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు ముఖ్యంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మైనర్ల డ్రైవింగ్ రికార్డు లేని వాహనాలు తదితర అంశాలలో నిర్వహించే తనిఖీలలో రాజీ లేకుండా ఎలాంటి బేసిజాలకు పోకుండా కఠినమైన జరిమానాలను వేయాలని ఆదేశాలు ఇచ్చారు, పట్టణ ప్రాంతాలలో ట్రాఫిక్ క్రమబద్ధనకు సరైన చర్యలు తీసుకొని పార్కింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు, ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులు కిందిస్థాయి స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు, జిల్లాలో లైసెన్స్ పొందిన మద్యం షాపుల వద్ద అనధికారికంగా పని బెడ్ రూములు ఏర్పాటు చేసిన వారిపై కఠినమైన నిర్ణయం తీసుకోవాలని వారికి ఆదేశాలు ఇచ్చారు, ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సుధాకర్, మహిళ పిఎస్ డిఎస్పి బాలస్వామి రెడ్డి, డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీం, కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, పొద్దుటూరు డిఎస్పి భావన, మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్‌రావు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ జిల్లాలోని సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు, మద్యం షాపుల వద్ద అనధికారిక పర్మిట్ రూముల్లో మద్యం సేవించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు.

**నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్**

కడప జూలై 11: జిల్లాలో గంజాయి నిర్మూలనకు పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ జిల్లాను గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఆచూకీ కనుగొని వారి కుటుంబసభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే



మహిళలు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల న్నారు. సమస్యను సావధానంగా విని విచారించి పరిష్కరించాలని ఆదేశించారు. వైన్ షాపులవద్ద నిబంధలకు విరుద్ధంగా అనధికారిక పర్మిట్ రూమ్ లలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్.పి గారు తెలిపారు. జిల్లాలోని పట్టణాల్లో ట్రాఫిక్ క్రమబద్దీకరణపై దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి గస్తీ ని పెంచాలని ఆదేశించారు. గతంలో చోరీ కేసుల్లో సొత్తును త్వరితగతిన రికవరీ చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని, మరో మారు నేరాలకు పాల్పడకుండా చూడాలని తెలిపారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర్‌రావు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, జిల్లాలోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# ఆర్బికే సిబ్బంది పైసా వసూలు

## రైతులకు మినుములు కంది విత్తనాలు ఉచితం, వీటిపై చర్యలు తీసుకునేది ఎవరు..?




**కలసపాడు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద బడుగు బలహీన వర్గాల సన్న చిన్న కారు రైతుల కోసం ఉచితంగా మినుములు, కందుల విత్తనాలు అందించాలని ప్రభుత్వం ఆర్బికే కేంద్రాలకు విత్తనాలను సరఫరా చేసింది. అయితే ఇదే అదునుగా చూసుకున్న అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల నుండి 300 చొప్పున డబ్బులు వసూలు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది.. ఇది ఎక్కడో కాదు కలసపాడు సచివాలయ పరిధిలోని ఆర్ బి కే సెంటర్లో మినుముల కోసం వెళ్లిన రైతుల దగ్గర రూ.300లు నగదు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని సిపిఐ మండల నాయకులు గుడిమే సునీల్ కుమార్ ఆరోపించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కోసం కష్టపడి రైతుల కోసం అనేక పథకాలు ఉచితంగా ఏర్పాటు చేశారు సచివాలయ సిబ్బందికి వచ్చే జీతాలు సరిపోక రైతులకు ఇచ్చే ఉచిత విత్తనాలపై ప్యాకెట్ కి 300 వసూలు చేస్తున్నారు దీనిపై జిల్లా అధికారులు చర్య తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పై విషయంపై పోరుమామిళ్ల వ్యవసాయ అధికారిని వివరణ కోరగా ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన విత్తనాలపై రైతులకు ఉచితంగా ఇవ్వాలని ఆర్బికే సిబ్బందికి తెలిపానన్నారు. కానీ ఆర్పికే సిబ్బంది రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి అటు డబ్బులు వసూలు చేసిన వారిపై విచారణ చేసి కఠినమైన చర్య తీసుకుంటామ ని ఆయన అన్నారు.

# ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు

## ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం

## టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక కాపువీధిలోని ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రూపకర్త సిఎం చంద్రబాబు ఒక విజనరీ కలిగిన నేత అని, ఆయన సారథ్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తోందన్నారు. అలాగే గత ఎన్నికల్లో చెప్పిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమాకుమార్, మహమ్మద్, జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

# తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం..!

**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తొట్టిగారిపల్లె, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం చింతలచెరువు నందు ప్రపంచ జనాభా దినోత్సవం మరియు డ్రై డే ఫ్రైడే జరపడం అయినది ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రమేష్ కుమార్ మరియు జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ జూలై 11 వ తారీఖున ప్రతి సంవత్సరము జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం, జనాభా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని జనాభా పెరుగుదల వలన కలిగే ఆర్థిక మరియు వనరుల కష్టాలు నష్టాలను గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో ఆడపిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలనీ ఆడపిల్ల తల్లి కావడానికి శారీరికంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలని కోరుకోవాలి,అప్పుడే తల్లి బిడ్డ యొక్క ఆరోగ్యముగా ఉంటారని మరి చిన్న వయసులో వివాహం చేయటం ఉన్న చట్టరిచ్ నేరమని అందుకు ఆడపిల్ల తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని బాల్య వివాహాల వలన కలిగే కష్టాలు నష్టాలను గురించి వివరించారు. ఆడపిల్ల మానసికముగా శారీరకంగా ఆరోగ్యకరంగా భాగున్నప్పుడే బిడ్డకు మంచి జన్మనిస్తుంది అని అప్పుడే ప్రపంచమంతయు ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. ప్రతి తల్లి బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని మరియు మొదటి బిడ్డ బడికి పోయాక రెండో బిడ్డ రావాలి ఒడికి అని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని అక్కడ వారికి ఆరోగ్య బోధనం చేశారు. ప్రపంచంలో బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అరికట్టాలని బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా కలిగే దుష్పరిణామాలను తల్లిదండ్రులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సలహాలు సూచనలు, ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ టీ. నరసింహారెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా విరోచనాలు వాంతులు అయ్యే అవకాశాలు ఉంటాయి కనుక ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ గ్రామాల్లో తిరిగి అంటూ వ్యాధులు వచ్చే కష్టనష్టాలను గురించి, వాటిని రాకుండా



చూసుకోవాలని పేర్కొనడమైనది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు భోజనం ముందు భోజనం తర్వాత బహిర్గ భూమి వెళ్ళినప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని ప్రతి బేస్తవారము రక్తహీనతకు ఐరన్ మాత్రలు మింగాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియజేయడమైనది స్కూల్ పిల్లలు మరియు ఆరోగ్య సిబ్బందితో ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతిజ్ఞ మరియు ర్యాలీలు సమావేశాలు చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ మరియు డాక్టర్ జె వినయ్ కుమార్ బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టీ నర్సింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కే వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఏఎన్ఎం నాగమ్మ,వసుంధర,సి.పద్మావతి చింతలచెరువు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుస్మిత ఆశా కార్యకర్త రాజమ్మ 104 సిబ్బంది మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యా రాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం అయినది.

# ఎర్రగుంట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల టౌన్ విద్యుత్ వినియోగదారు లందరికీ తెలియజేయడం ఏమనగా శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రియ దర్శన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్లలో మెయింటెనెన్స్ వల్ల ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లి రోడ్డు ,రాణివనం, వినాయక నగర్, సుందరయ్య నగర్, ప్రొద్దుటూరు రోడ్డు ఎస్టేట్ ఏరియాలలో ఉదయం 8:00నుండి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును కావున ప్రజలందరూ సహకరించాలన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని రూపుమాపుదాం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడాలని, సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రా, ప్రభావతి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో డ్రై డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల కు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అలాగే చెట్ల పెంపకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ మొక్కలు ఇళ్ల ముందు పెరటిలోనూ, ఖాళీ స్థలాల్లో పెంచి, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని ఆమె చెప్పారు.

# ద్విచక్ర వాహనాలు వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరికి ద్విచక్ర మోటార్ బైక్ వాహనాలు ఎంతో అవసరం అని వాటిని నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబం ధనలను పాటించాలని ఎస్కేఆర్ అండ్ ఎస్కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం బాషా అన్నారు, శుక్రవారం రాయల్ రషీద్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమ నిర్వహిం చారు, ఆ సందర్భముగా ప్రిన్సిపాల్ సలీం భాష మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలతో పాటు విద్యార్థినిలు కూడా దిచక్ర వాహనాలను నడుపుతున్నారు. అందులో అతి చిన్న వయస్సు మైనర్లు కూడా వాహనాలు నడుపుతున్నారు, ఆలా నడిపి ప్రమాదాలకు గురి కావద్దుఅన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా, ఎకనామిక్స్ లెక్చరర్లు గురు మోహన్, విజయలక్ష్మి, అనురాధ, షాలిని, విద్యార్థినిలు పాల్గొన్నారు,

# ప్రపంచ జనాభా దినోత్సవంపై ర్యాలీ

## పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి



**వేంపల్లె,మేజర్‌న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం పెరుగుతున్న జనాభా వల్ల ఏర్పడుతున్న సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడమన్నారు. అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమన్నారు. దేశాభివృద్ధి, కుటుంబ అభివృద్ధికి జనాభా నియంత్రణ ముఖ్యమన్నారు. అధిక జనాభా ద్వారా పర్యావరణ వ్యవస్థకు, మానవాళి పురోభివృద్ధికి తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. జనాభా పెరుగుదల వలన కలిగే నష్టాలపై అవగాహన పెంచుకోవా ల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుభాషిణి, శాంతి, నిహారిక, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సిబ్బంది సమావేశం

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** శుక్రవారం నాడు పెండ్లిమర్రి మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణ సుమంత్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రెడ్డయ్య ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్ర సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు వ్యవసాయ అధికారి కృష్ణ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ, పంట నమోదు కార్యక్రమము త్వరలో ప్రారంభం అవుతుందని రైతు సేవ కేంద్రంలోని సిబ్బంది అందరూ వివరములతో సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. అలాగే క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ ని రైతులకు వివరించ వలెనని వాతావరణ ఆధారిత భీమా క్రింద అరటి, పత్తి,, వేరుశనగ,, చీని పంటలకు ఈనెల జూలై 15 వ, తేదీన ఆఖరి తేదీ గా చెప్పడం జరిగింది. వ్యవసాయ శాఖ తరపున డ్రోన్స్ సబ్సిడీలో (80 శాతం) ఇస్తున్నామని కొత్త టెక్నాలజీని అందరూ అంది పుచ్చుకోవాలని ఆసక్తి కలిగిన రైతులు కార్యాలయంలో సంప్రదించ వలెనని తెలిపారు.. మండలానికి కావలసిన ఎరువుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉద్యాన వన శాఖ అధికారి రెడ్డయ్య మాట్లాడుతూ, ఉద్యానవన పంటలను అధికంగా ప్రోత్సహించాలని అందుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం అందించాలని సిబ్బందికి సూచించారు.



# తల్లికి వందనం పథకానికి ఎస్సీ విద్యార్థులు బ్యాంకు లింక్ చేయాలి

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: 2025-26 సంవత్సరానికి సంబంధించి తల్లికి వందనం పథకం నిధు లు ఇంటర్మీడియట్ మొదటి రెండో వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు విద్యార్థి బ్యాం కు అకౌంట్ కి మాత్రమే డబ్బులు జమ చేయడం జరు గుతుందని ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వైయస్సార్ జిల్లా శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైయ స్సార్ కడప జిల్లా లో ఇంకా 1896 మంది ఇంటర్మీడియట్ మొదటి రెండోవ సంవత్సరానికి సంబంధించి ఎస్సీ విద్యార్థుల అకౌంట్ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కావున ఎస్సీ విద్యార్థులు వెంటనే మీ సమీప పోస్టాఫీసులో ఖాతాను తెరచి మీ ఆధార్ నెంబర్ కి, ఎన్ పి సి ఐ పోర్టల్ కి లింక్ చేసుకొనవ లెను కోరారు. ఒకవేళ విద్యార్థికి ఇది వరకే బ్యాంక్ అకౌంట్ ఉన్నట్లయితే ఆ అకౌంట్ కు ఎన్ పి సి ఐ లింక్ చేయించాలని సూచిం చారు . మీ అకౌంట్ కు ఎన్ పి సి ఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) లింక్ అవడం వల్ల తల్లికి వందనం పథకం డబ్బులు ఎటువం టి ఇబ్బంది లేకుండా జమ చేయబ డుతుందని తెలిపారు.

# చోరీ కేసుల్లో అపూర్వ విజయాలు

**ఎస్సై పెద్ద ఓబన్నకు - ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ప్రశంసలు**
**నగదు బహుమతులు ప్రశంస పత్రంతో - ఘనంగా సత్కారం**



వల్లూరు, మేజర్‌న్యూస్ : చోరీ కేసుల్లో చాకచక్యంగా విచారణ చేపట్టి, అరుదైన విజయాన్ని సాధించిన వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్నకు ఆయనతోపాటు కానిస్టేబుల్ నాగరాజుకు జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఘనంగా అభినందనలు తెలిపారు. దొంగతనాల కేసుల్లో మాయమైన చోరీ సొత్తును పూర్తిగా రికవరీ చేయడమే కాకుండా, నిందితులను వేగంగా అరెస్ట్ చేసి న్యాయానికి అప్పగించిన శ్రద్ధను జిల్లా ఎస్పీ ప్రశంసించారు, ఎస్పీ ఆఫీసులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ కి, కానిస్టేబుల్ నగదు రివార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. డ్యూటీపై గల నిబద్ధత, నైతికత, ప్రజల పట్ల విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించడం పోలీసు వ్యవస్థకు మేలు చేస్తుందని ఈజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. చోరీలపై ప్రజల్లో భయం పోయేలా, న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకం పెరగేలాగు ఓబన్న తీసుకున్న చర్యలు ఇతర అధికారులకు ప్రేరణగా నిలుస్తాయి. పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు. ప్రజలలో పోలీసులపై నమ్మకాన్ని పెంచే విధంగా వ్యవహరించిన వల్లూరు పోలీసులకు అభినందనలు వెల్లువెత్తాయి..

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : రాష్ట్రం ఆర్థిక సంక్షేమంలో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని మండల తెలుగుదేశం యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో కానాల మల్లికార్జున రెడ్డి బ్రహ్మంగారి మఠం మండలం, రేకులకుంట పంచాయతీలోని బూతు నెంబర్ 231 డి.అగ్రహారం గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూతు ఇంచార్జ్ రామచంద్ర, ఇల్లూరి లక్ష్మీరెడ్డి,వీరమోహన్ రెడ్డి, డీలర్ దశరథ,పుటాల శివ యాదవ్,పెరుగు నాగేంద్ర, టిడిపి కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బదిలీ అయిన ఉద్యోగులకు ఘన సన్మానం



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల మండలం పెదనపాడు, వలసపల్లె , తుమ్మలపల్లె, పరిధిలో సచివాలయంలో పనిచేస్తున్న పలు శాఖ ఉద్యోగాలు బదిలీలు అయినారు. శుక్రవారం పెద్దనపాడు గ్రామ సచివాలయంలో బదిలీ అయిన ఉద్యోగులందరికీ పెదనపాడు వార్డు మెంబర్ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్రగుంట్ల మండలం ఇంచార్జ్ జెడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య పెదనపాడు సర్పంచ్ సాంబ శివరెడ్డి పాల్గొన్నారు.

# దువ్వూరు సొసైటీ చైర్మన్‌గా రామ మోహన్ రెడ్డి

**ఎమ్మెల్యే,మండల కన్వీనర్లకు కృతజ్ఞతలు**
**పోలు రామ మోహన్ రెడ్డి**



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కమిటీ చైర్మన్‌గా పోలు రామ మోహన్ రెడ్డిని ప్రభుత్వం నియమించి నట్లు రామమోహన్ రెడ్డి తెలిపారు. దువ్వూరు మండలం,చింతకుంట గ్రామ పంచాయితీ పరిధిలోని సంగటి తిమ్మాయిపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పోలు రామమోహన్ రెడ్డి దువ్వూరు పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకు సొసైటీ చైర్మన్ గా, సభ్యులుగా మార్తల వెంకటేశ్వర్ రెడ్డి, బోధనపు శివకుమార్ లను నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఇతర మండల టిడిపి నాయకు లకు రామమోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య క్రమశిక్షణతోనే విద్యార్థుల భవిత

**స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభోత్సవంలో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..**



కమలాపురం మేజర్‌న్యూస్ : మంచి విద్య క్రమశిక్షణతో విద్యార్థుల భవిత దాగి ఉందని అందుకోసం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల బాధ్యత ఉందని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని కొండాయపల్లి వద్ద ఉన్న శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అమూల్యం, ప్రధానంగా పిల్లలు తప్పటడుగు వేయడానికి కారణమైన సెల్ఫోన్ వాడకాన్ని తగ్గించి వారి భవిష్యత్తుకు తల్లిదండ్రులు పాటుపడాలన్నారు, సమాజంలో విద్యతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు దాగి ఉందన్నారు, అందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, ఇక్కడి పాఠశాల విద్యపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు తమకు మంచి విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని తెలపడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు, అనంతరం శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత అనంతరెడ్డి, డైరెక్టర్ వాసుదేవ రెడ్డి కలిసి ఎమ్మెల్యేను శాలవతో సన్మానం చేసి మెమొంటోను అందజేశారు, ఈ కార్యక్రమంలో స్కౌట్ సుమంతు, బాల మైసూరా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వినూత్న పథకాలతో విద్యారంగంలో పెను మార్పులు తెచ్చింది జగన్

**మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి**



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న పథకాలతో విద్యారంగంలో పెను మార్పులు తెచ్చారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ 2019 -24 వైసీపీ ప్రభుత్వంలో విద్య కు స్వర్ణ యుగం అన్నారు. నాడు - నేడు మనబడి ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చడం, అమ్మఒడి అందించి పిల్లలను పనికి పంపకుండా తల్లిదండ్రులకు నగదు అందించి బడిబాట పట్టించడం, విద్యా కానుక, గోరుముద్ద, కంటి పరీక్షలు చేయించి, వినూత్న ఆలోచనలు నిష్పక్షపాతంగా అమలు చేసి గొప్ప నాయకుడయ్యారని వివరించారు. కానీ గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ఓ పాఠశాలలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన అని అన్నారని, చివరికి పాఠశాలలో విద్యార్థులకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్దాలు చెప్పటం బాధాకరమన్నారు. ప్రజా సేవ చేసి, ప్రజల కోసం నూతన పథకాలు ఆలోచించి నిష్పక్షపాతంగా అమలు చేస్తే గొప్ప నాయకుడవుతాడే కానీ, ఈ విధంగా ప్రక్క వారి ఆలోచనలను తమవని చెప్పుకుంటే కాదని వివరించారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నివారణతో హరిత భవిష్యత్తుకు బాటలు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వ్యర్థాల నివారణతో హరిత భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసప్రసాద్ అన్నారు. మండలంలోని గోపవరం పంచాయతీ పరిధిలో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాస్టిక్ బాటిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిశుభ్రతను మెరుగుపరచడం, మలినాలను తగ్గించడం, పునఃప్రయోగానికి ప్రోత్సాహం ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇది శుద్ధమైన మరియు హరిత భవిష్యత్తు దిశగా అడుగులు వేయడంలో ఒక ముఖ్యమైన ప్రయత్నం అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇందిర పాల్గొన్నారు.

# దొంగతనాల కేసుల్లో చోరీ చోత్తు రికవరీ

**సిఐ రోషిన్‌కు - ఎస్పీ ప్రశంసా పత్రంతో అభినందనలు**



కమలాపురం, మేజర్‌న్యూస్ : దొంగతనాల కేసుల్లో మాయమైన సొత్తును పూర్వపరాలు తెలుసుకొని క్షణాల్లో రికవరీ చేసిన కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె రోషన్ ను అభినందించి నగదు బహుమతులు ప్రశంసా పత్రం అందజేసి అభినందించిన ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, విధి పట్ల ఆయన చూపిన నిబద్ధత చట్టానికి న్యాయం చేకూర్చేలా పనిచేసిన పోలీస్ అధికారుల దృష్టాంతంగా సీఐ రోషన్ నిలిచారు, ఆయనతో పాటు సర్కిల్ ఆఫీస్ నుంచి కానిస్టేబుల్ సుధాకర్ ను అభినందించి ప్రశంస పత్రం అందజేసిన ఎస్పీ, వీరికి పోలీస్ సిబ్బంది నుంచి అభినందనలు వెలువత్తాయి..

# లక్ష మల్లెలతో దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు




**బద్వేల్ మేజర్ న్యూస్** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలిసియున్న శ్రీ దుర్గా దేవి ఆలయంలో ఆషాడ మాసం పురస్కరించుకుని మూడవ శుక్రవారం సందర్భంగాలక్ష మల్లెలతో శ్రీదుర్గాదేవి అమ్మవారికి మహిళలుభక్తిశ్రద్ధలతో లక్ష మల్లెపూలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ప్రదీప్ మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మూడవ శుక్రవారం అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన రోజు సందర్భంగా శ్రీ దుర్గాదేవి ఆలయమునందు పట్టణములోని మహిళలచే ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మెడికల్ స్టోర్ అధినేత దర్శి సుబ్బరాజా తెలుగుదేశం పార్టీ నాయకుడు వడ్లపూడి నాగభూషణం మాజీ మార్కెట్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ అశోక్ కుమార్ రెడ్డి , రవిశంకర్ రెడ్డి మనోహర్వారిఆధ్వర్యంలో ప్రత్యేకంగా తెప్పించిన లక్ష మల్లెపూలతో అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పముతో వారి అభ్యర్ధన మేరకు ఆలయ ప్రధాన అర్చకుడు ప్రదీప్ అహంకారంతో వారి అభ్యర్ధన మేరకు పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ నిర్వాహకులు తెప్పించిన మల్లెపూలను భక్తులు మంగళ వాయిద్యాల నడుమఅమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణము లోకి చేరుకొని అమ్మవారి గుడి చుట్టూ ప్రదర్శనలు చేసిన అనంతరం ఆలయ ప్రధాన పురోహితుడు ప్రదీప్ శ్రీ దుర్గాదేవి మంత్ర పుష్పము పటిస్తూ మహిళలచే వారి వారి గోత్రనామాలతో అమ్మవారికి లక్ష మల్లెపూలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొ న్న మహిళలు పురోహితులు చెప్పే వేదమంత్రాలను స్మరిస్తూ పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ అర్చకుడు ప్రదీప్. భక్తులచే పూజింప బడ్డలక్ష మల్లెలతో శ్రీ దుర్గా దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు లక్ష మల్లెలతో అలంకరించినఅమ్మవారిని దర్శించు కొని పట్టణంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని అదేవిధంగా వ్యాపార అభివృద్ధి చెందాలని పలువురు భక్తులు అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. పూజా కార్యక్రమం అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పసుపు కుంకుమ గాజులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పూజా కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినందుకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సప్త శనివారాల పూజలకు ఆహ్వానం



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** సింహాద్రిపురంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్త శనివారాల పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు ప్రజలకు ఆహ్వానం పలుకుతూ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పత్రికా ముఖంగా తెలియజేస్తూ స్వస్తి శ్రీ చాంద్ర మనేనా శ్రీ విస్వవాసు నామ సంవత్సరం విదియ తిథి ఈనెల 12వ తేదీన మన సింహాద్రి పురం కొలువైన శ్రీశ్రీశ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర ఆలయంలో సప్త శనివారాల వ్రతం మొదలు అవుతుందీ కావున కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించ మనవి

**గమనిక:**సప్త శనివారాలు పాల్గొన దలచిన భక్తులు ఆలయ అర్చకునికి కానీ ఆలయ కమిటీ కి లేదా అయిన మీడియా ఇంచార్జి యాగంటి బాలకృష్ణ తెలిపారు కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

# కూరగాయలతో గంగాభవాని అమ్మవారి అలంకరణ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** గంగా భవాని అమ్మవారిని ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో చింతకుంట గ్రామానికి చెందిన బెంగళూరు సిటీలో నివసిస్తున్న కోగటం బాల వీరారెడ్డి ఆధ్వర్యంలో గంగా భవాని అమ్మవారు కూరగాయలతో (శాకాంబరి) ఘనంగా అలంకరించారు. శాకంబరి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో గంగాభవాని అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మహిళా మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దువ్వూరు మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఆయురారోగ్యాలతో తూలనాడుతూ ఉండాలని పూజలు చేసి ఆకాంక్షించారు. వివిధరకాల కూరగాయలతో, పండ్లతో అమ్మవారిని ప్రత్యే కంగా అలంకరించినారు. ప్రజలు దర్శించు కుని భక్తిశ్రద్ధలతో పూజించారు.వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్లు చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలకు తొత్తుగా మారిన విద్యాశాఖ ఇంటర్ బోర్డు అధికారులు

## పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులు పూర్తిగా వైఫల్యం చెంది యాజమాన్యాలకు తోత్తుగా మారారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు.గురువారం పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా విచ్చలవిడిగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి యువజన సంఘాలు అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కూడా ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించ లేదన్నారు. కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, కడప ఎంఈఓ గంగిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రిలు అత్యంత అవినీతికి కార్పొరేట్ ప్రవేట్ మరియు ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారారని ఇది తెలిసిన పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ వారికి కొమ్ముకాస్తున్నారన్నారు. అదేవిధంగా ఇంటర్ ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య జిల్లాలో కార్పొరేట్ మరియు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఎంసెట్, ఐఐటి, జేఈఈ,మెయిన్స్,నీట్ పేర్లతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ మరియు సొంతంగా ప్రైవేట్ వసతి గృహాల ఏర్పాటు విచ్చలవిడిగా దోపిడికి గురి చేస్తున్నారన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి జిల్లాలో ఉన్న గుర్తింపు లేని పాఠశాలలు జూనియర్ కళాశాలలు పేర్లు ప్రకటించే విధంగా విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులకు జారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకుడు మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి పల్లె సొసైటీ అధ్యక్షుడిగా సాంబశివారెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్** న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలం వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షునిగా యాలటూరు సాంబశివారెడ్డిని ప్రభుత్వం నియ మించింది. ఆయన మాట్లా డుతూ ఈ పదవి కేటాయించిన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. చాపాటి సురేష్ కుమార్ రెడ్డి, ఆది బోయినరామయ్య కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

# అత్యవసర సేవలు ఎంతో దూరం : ఆర్‌సిపి



**కడప ఎడ్యుకేషన్ మేజర్** న్యూస్ ఆపద కాలంలో ఉన్న వారికి అన్ని వేళలా అందు బాటులో ఉండవలసిన అత్యవసర సేవలు, 104, 112,సామాన్య ప్రజలకు ఎంతో దూరంగా ఉన్నాయని, ఆయా నెంబర్లకు ఫోన్ చేస్తే సకాలంలో స్పందన లేదని, ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం నందు మీడియాతొ మాట్లాడుతూ, గతంలో అత్యవసర సేవలైన 104, 100, ప్రస్తుతం 112, అత్యవసర సమయాలలో ఎల్లవేళలా అందుబాటులో ఉండేవని, ఆపదలో ఉన్నవారు ఆయా నెంబర్లకు ఫోన్ చేసి కావలసిన వైద్య సహాయ సమాచారాన్ని, పోలీసులకు ఫిర్యాదులు మొదలైన సమాచారాన్ని తీసుకునే వారిని, గత కొంతకాలం నుంచి ఆ నెంబర్లకు కాల్ చేస్తున్న వారికి సరైన స్పందన రావడంలేదని, అత్యవసర సేవలు సకాలంలో అందక పోవడం వల్ల ప్రజలు నిరాశ చెందుతున్నారని అత్యవసర సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి అమ్మవారికి చీరే సారే సమర్పణ



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణంలో శాంతినగర్ లో వెలిసిన శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ తల్లి అమ్మవారికి నడివూరి లో వెలసిన శ్రీ అంకమ్మ దేవాలయం నుంచి మహిళా భక్తులు ఆలయ కమిటీ అధ్వర్యంలో చీరే సారే అమ్మవారికి సమర్పిం చారు. శుక్రవారం సాయంత్రం శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం నుంచి లను మేళ తాళాలతో భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకున్నారు. చీర సారె తో వచ్చిన శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం ఆలయ మహిళా కమిటీ సభ్యులను శ్రీ శ్రీ ఏరువాక గంగమ్మ టెంపుల్ సేవా సమితి సమితి నిర్వాకులు ఆహ్వానించారు. అనంతరం వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలను సమర్పించారు.

# పిడుగుపల్లె పంచాయితీ సెక్రెటరీకి సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడు మండలంలోని పిడుగుపల్లె గ్రామ పంచాయితీ సచివాలయం సెక్రటరీ గుంట్ల మహేష్. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ముద్దంవారి పల్లె గ్రామానికి చెందిన సగిలి డేవిడ్. మరియు సగిలి జయన్న ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్ జరీనా మాట్లాడుతూ సెక్రెటరీ గొంట్ల మహేష్. పిడుగుపల్లె పంచాయతీలోని గ్రామాల సైతం ప్రజలకు సేవలు చేశారని. ఆమె కొనియాడారు. ప్రజలను. సిబ్బందిని సోదరుని భావంతో పని చూసేవారని ఆమె పేర్కొన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్. సచివాలయం సర్వేయర్ ఓ. స్వాతి. పెండ్లిమర్రి పంచాయితీ సెక్రెటరీ సుబ్బారావు. ముద్దంవారిపల్లె. పిడుగు పల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా

## మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్న శక్తి టీములు




**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలోని వివిధ కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆట కట్టించేందుకు జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రోన్‌కెమెరాలతో నిఘా పెడుతున్నామని మహిళా ఎస్ఐ శాంతమ్మ తెలిపారు శుక్రవారం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వర్కింగ్ మహిళ వసతి గృహాలు వద్ద విద్యార్థులకు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామని ఆమె పేర్కొన్నారు ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై దృష్టి పెడుతున్నామని అన్నా రు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల భద్రత శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు శ్రమిస్తున్నా రని తెలిపారు, శక్తి'టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కను పెంచడానికో పాస్ పోర్ట్!

## విద్యార్థులకు అందజేసిన ప్రభుత్వం

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించేందుకు 4 ఆపై తరగతుల విద్యార్థులకు ప్రభుత్వం మొక్కలను అందిస్తోంది. గురువారం జరిగిన మెగా పీటీఎం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ పేరుతో ఒక పుస్తకాన్నీ ఇచ్చారు. ఇందులో మొక్క వ్యవహారనామం, సాంకేతిక నామం, ఏ తేదీన, ఏ ప్రాంతంలో మొక్కను నాటారనే వివరాలను పొందుపరచాల్సి ఉంటుంది. విద్యార్థులు తమకు ఇచ్చిన మొక్కకు వారి తల్లి పేరు పెట్టి, కుదిరిన చోట నాటాలి. తర్వాత ప్రతి మూడు నెలలకోసారి దాని ఎదుగు దల స్థితిని పాస్ పోర్టులో నమోదు చేస్తారు. దానికి అనుగుణంగా విద్యార్థికి గరిష్టంగా 5 పాయింట్ల వరకు వస్తాయి. సంవత్సరానికి రెండు సార్లు ఉపాధ్యాయుడు వీటిని నిర్ధారించి సంతకం చేయాల్సి ఉంటుంది. 'మొక్క ఎదుగుదలతో నా ప్రయాణం' అనే వాక్యంతో వాక్యంతో ఉన్న ఈ పాస్ పోర్టు విద్యార్థులను అమితంగా ఆకర్షి స్తోంది.



ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న గ్రీన్ పాస్‌పోర్ట్
మొక్కల ఎదుగుదల వివరాల నమోదుకు గ్రీన్ పాస్‌పోర్ట్‌లో ఇచ్చిన కాలమ్‌లు

# జనాభా అభివృద్ధికి దేశాభివృద్ధికి ఆటంకం కాకూడదు

**పులివెందుల మేజర్ న్యూస్** ఏ దేశ జనాభా అభివృద్ధి ఆ దేశ అభివృద్ధికి ఆటంకం కాకూడదని ప్రముఖ చరిత్రకారుడు ,ప్రభుత్వ కళాశాల వేంపల్లి చరిత్ర అధ్యాపకుడు బాలకొండ గంగాధర్ పేర్కొన్నారు. నేడు ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని పులివెందల ప్రభుత్వ మహిళా కళాశాల రాజనీతి శాస్త్ర శాఖ తమ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న గంగాధర్ మాట్లాడుతూ జనాభా అభివృద్ధి ఒకరకంగా లాభాలు ఉన్నప్పటికీ అనేక కోణాల్లో దానిని నిరోధించాల్సిన అవసరాన్ని గురించి అనేక విషయాలను వెల్లడించారు .ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసులు అధ్యక్షతన కళాశాల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ బాల నారాయణ అనుసంధానం చేశాడు .అధ్యక్షుడు ప్రిన్సిపల్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ ద్వారా దేశ అభివృద్ధి సత్వరంగా జరుగుతుందని భావించారు. సమన్వయ అధికారి డాక్టర్ బాల నారాయణ గారు మాట్లాడుతూ దేశాభివృద్ధి యువత చేతిలో ఉందని జనాభాలో యువతే ప్రముఖ పాత్ర వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు మాట్లాడుతూ జనాభా నియంత్రణకు ప్రభుత్వము ప్రజలు తీసుకోవలసిన అనేక విషయాలను వివరించారు. ఇంకను ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ అధికారిని డాక్టర్ విజయలక్ష్మి గారు కళాశాల ప్రభుత్వ పాలనా శాస్త్రం అధ్యాపకురాలు హేమ, లిఖిత, మస్తాన్ బీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు అతిథులతో కళాశాల సిబ్బంది చెట్లను నాటించి పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేశారు




# తల్లికి వందనం షరతులు లేకుండా ప్రతి విద్యార్థికి అందచేయాలి

## కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళబాబు డిమాండ్

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం కొంత మంది విద్యార్థులకే చెందుతూ ఉంది అని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు అన్నారు. విద్యార్థులను మోసం చేయడం లో నాడు వైసీపీ ప్రభుత్వం,ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం లు రెండు దొందూ దొందే అని మామిళ్ళ బాబు అన్నారు.అప్పుడు వైసీపీ ప్రభుత్వం లో విద్యార్థుల దగ్గర నుండి రెండు వేలు నొక్కారు,ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం కూడా రెండు వేలు రూపాయలు విద్యార్థుల సొమ్మును దోచుకోవడం మరీదారుణం అని మాట్లాడారు. చాలా మంది విద్యార్థులకు 13000 రూపాయలు మాత్రమే తల్లికి వందనం వచ్చింది, అంటే మిగతా రెండు వేల రూపాయలునొక్కేయడమే కదా, ఇదేనా కూటమి ప్రభుత్వం అభివృధి అంటే అని మాట్లాడినారు. ఈ రెండు ప్రభుత్వాలు దాచుకో ,దోచుకో అనే విధంగానే పని చేస్తుండటం దారుణము అని మాట్లాడారు .అంతేకాకుండా నిన్న జరిగిన పేరెంట్స్ మీటింగ్స్ లలో ఏ ఒక్కరు కూడా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మాలిక వసతులు మీకు సరిగ్గా ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగిన దాఖలాలు లేవు అని వాపోయారు.అంతేకాకుండా చాలా ప్రభుత్వ పాఠశాలలో ,గ్రౌండ్ లేక ,త్రాగటానికి నీరు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు,కొన్ని చోట్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్న చోట్ల సరియిన రోడ్డు మార్గాలు లేక పాఠశాలకు రావటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అని మామిళ్ళ బాబు మాట్లాడారు , వీటన్నిటి పైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని మాట్లాడారు.వెంటనే కూటమి ప్రభుత్వం షరతులు లేకుండా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం తరుపున డిమాండ్ చేస్తున్నాము.




# ప్రభుత్వ ఐటిఐ మైనారిటీస్ కడప 2వ విడత అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** స్థానిక కడప రిమ్స్ వద్ద ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ మైనారిటీస్ నందు నందు 2వ విడత అడ్మిషన్లకై 10 వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన ఆపై అర్హతలు వున్న విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. అభ్యర్థులు నేరుగా తమ 10వ తరగతి మార్కుల జాబితా, టి.సి, కులధృవీకరణ పత్రం, ఆధార్, ఫోటో, మెయిల్ ఐ.డి., మొబైల్ నంబరు తీసుకొని ఐటిఐ వద్దకు వచ్చి ఉచితముగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తును సమర్పించవలెను. అభ్యర్థులు స్వయముగా దరఖాస్తును వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకొనవచ్చును. రిజిస్టర్ చేసిన దరఖాస్తును తప్పని సరిగ వెరిఫికేషన్ చేయాలి.ఐ.టి.ఐ నందు ఎలక్ట్రిషియన్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్స్ (కోపా) కోర్సులకు 10 వ తరగతి ఉత్తీర్ణత మరియు వెల్డర్ ట్రేడ్ కొరకు 10 వ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా అర్హులు. కావున అర్హత, ఆసక్తి కల్గిన వారు వెంటనే ఈ నెల అనగ జులై 15,2025 లోగ దరఖాస్తులను సమర్పించి అవకాశమును సద్వినియోగపరుచుకొనవలెనని ప్రిన్సిపల్ ఎం జ్ఞాన కుమార్ తెలియజేస్తున్నారు.

# జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

## పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులకు ఉన్నత చదువు దూరం చేసే జీవో నెంబర్ చేసి పెండింగ్లో ఉన్న 6400 ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర సమైక్య జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం మీ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటి కాలేజీలో విద్యార్థులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం చేస్తూ గత వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 77 రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు అలాగే 117 రద్దు చేసి మూతపడిన పాఠశాలలు తిరిగి ప్రారంభించాలని, సాంఘిక సంక్షేమ వసతులు గృహాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతినెల మిస్ చార్జీలు విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని ప్రభుత్వాన్ని భవిష్యత్తులో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ మెంట్ లు మిస్ చార్జీలు అదేవిధంగా విద్య సంస్థలలో మౌలిక కల్పన కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థి విద్యార్థుల భవిష్యదృష్టిలో పెట్టుకొని జీవో నెంబర్ 77, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ నాయకులు పవన్ కళ్యాణ్, హేమంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అధిక జనాభా పెరుగుదలకు అవరోధం

## చిలంకూరులో ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన సదస్సు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా చిలంకూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓ ప్రైవేట్ స్కూల్ నందు అవగాహన సమావేశం డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి అద్వర్యంలో నిర్వహించారు. ఆయన దేశం, కుటుంబం అభివృద్ధికి, జనాభా పెరుగుదల అవరోద మని , కుటుంబ యజమాని ఇద్దరు పిల్లల తో కుటుంబ నియంత్రణ పద్దతులు పాటించాలని ,కౌమార బాల,బాలికలు వ్యక్తి గత పరి శు భ్రత పాటించి, రక్త హీనత లేకుండా పౌస్టికాహారం తీసుకోవాలని, శరీరకంగా, మానసికంగా అభివృద్ధి చెంది,21 సంవత్స రాలు నిండిన తరువాత వివాహం చేసుకోవా లని తెలిపారు.ప్రణాళిక బద్దమైన మాత్రుత్వం కోసం గర్భధారణ మధ్య ఆరోగ్యాకరమైన సమయం మరియు అంతరం తల్లి కావడా నికి సరియేన వయసు, శరీరకంగా, మనసి కంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు అనే నినాదాల తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు నాగ మునిరెడ్డి డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ సూపెర్వైజర్ శుభద్రమ్మ, హెడ్ మాస్టర్,టీచర్స్,ఆరోగ్య సిబ్బంది రాం ప్రసాద్,పుల్లమ్మ,గంగా భవాని, ఆశ కార్యకర్త లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో బీటెక్ రవి




**సింహాద్రిపురం మేజర్ న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక సింహాద్రిపురం మండల కూటమి నాయకులు కార్యకర్తలతో కలసి బీటెక్ రవి పాల్గొన్నారు. సింహాద్రిపురం మండల కేంద్రంలో ఇస్లాంపురం వీధిలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరి తగితిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పుప్పాల శ్రీధర్ రెడ్డి కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# పిన్న వయసులో వివాహాలు వద్దు..... ఆరోగ్యమే ముద్దు

## డాక్టర్ చెన్నారెడ్డి




**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చెన్నారెడ్డి గారి ఆధ్వర్యం లో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. చిన్న వయసులోనే వివాహాలు చేసుకో కూడదని ఆరోగ్య పరంగా అనేక సమస్యలు వస్తాయని స్త్రీకి వివాహ వయస్సు 21 సంవత్సరాలు పురుషునికి 24 సంవత్సరాలు ఉన్నప్పుడు వివాహం చేయడము వలన మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని ఒకరు లేదా ఇద్దరు పిల్లలు మాత్రమే కనడం వలన ఆ కుటుంబం ఆరోగ్యంగా ఆర్థికంగా బాగుంటుందని తెలి పారు. బిడ్డకు బిడ్డకు మధ్య అంతరము కొఱకు తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులు వాడాలని అంతరం 3 సంవత్సరాలు ఉంటే పిల్లలు మానసికంగా ఆరోగ్య ఉంటారని తెలిపారు కార్యక్రమంలో ఎమ్పిహెచ్ఓ రామ ప్రతాప్, పిహెచ్ఎన్ మార్గరేట్, ఎమ్పిహెచ్ ఎస్ రవీంద్ర నాథ్, వెంకట సుబ్బమ్మ స్టాఫ్ నర్స్ సౌజన్య, ఫార్మాసిస్ట్ నీరజ, సిహెచ్ఓ. సరోజ, ఎల్ టీ రేష్మా, ఏ. ఎన్. ఎమ్. సంధ్య, నీలావతి ఎఫ్ఎన్ఓ షాకీరా పాల్గొన్నారు.

# తెలుగు భాషా పరిరక్షణ సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



**కడప టౌన్ మేజర్ న్యూస్:** తెలుగు భాషను పరిరక్షించు కొనేటందుకు ఈనెల 12, 13వ తేదీల్లో కర్నూల్ టీజీవి కళాక్షేత్రం లో రాష్ట్ర స్థాయి తెలుగు భాషా పరిరక్షణ సదస్సును నిర్వహిస్తున్నా మని, భాష పరిరక్షణకు సమిష్టి కృషి అవసరమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ శాస్త్రాన్నైనా సంపూర్ణమైన అవగాహనతో నేర్చుకోవాలంటే మాతృభాష సరైన మార్గమని చెప్పారు. విద్యకు మాతృభాష, పాలనకు ప్రజల భాష శిశువుకు తల్లిపాల వంటివన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతి వాళ్లు వాళ్ళ భాషలో వాళ్ళు ఆత్మవిశ్వాసం తో ఉంటే వారి నైపుణ్యాలు సహజంగానే వికసిస్తాయన్నారని, కనుక ప్రతి ఒక్కరూ మాతృభాష పట్ల మమకారాన్ని పెంచుకోవాలన్నారు. సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి ప్రసంగిస్తూ తెలుగు గ్రంథాలన్నింటిని అంకెలీకరణ చేసి అంతర్జాలంలో చేర్చితే తద్వారా మనం మన మాతృభాషకు అంతర్జాతీయ స్థాయి కల్పించిన వారమవుతామని అన్నారు.ఆ దిశగానే సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం అడుగులు వేస్తుందన్నారు. గ్రంథాలయ తాళపత్ర పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ భాషాభివృద్ధిలో భాగంగా మన ప్రాచీన సంపదైన తాళపత్రాలను పరిరక్షించుకోవాలన్నారు. అటకలపై ఉన్న తాళ పత్రాలను సేకరించి, వాటిని శుద్ధి చేసి భద్రపరుస్తున్నామని తెలిపారు. విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ మనం మన పద్యాలను,సామెతలను, జాతీయాలను, నుడికారాలను ప్రయోగించడం గొప్పతనంగా భావించాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాని కనుకూలంగా మాతృభాష అభివృద్ధి జరగాలన్నారు. కార్యక్రమం లో భాషాభిమానులతో పాటు, పరిశోధన కేంద్రం గ్రంథ పాలకులు హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, చిట్టి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# సహచట్టం సాధన కమిటీ జిల్లా ప్రధానకార్యదర్శిగా బోనం వెంకటేష్



**కడపటౌన్ మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వైఎస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోనం వెంకటేష్ (సిలాస్) నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు ముదిరాజ్ చంటి నియామకం పత్రం అందజేశారు.బోనం వెంకటేష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయనకు ఈ పదవి ఇచ్చామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.వైఎస్సార్ కడప జిల్లాలో సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కాల్పించాలని వారు సూచించారు.ఈ సందర్భంగా సిలాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధానకార్యదర్శి గా నియమించిన జాతీయ అధ్యక్షులు ముదిరాజ్ చంటి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం వివరాలు తెలిపే అధికారుల బోర్డు ను తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు.తద్వారా ప్రజలు ఎవరిని సంప్రదించాలి అన్న సమాచారం తెలుస్తుందని అన్నారు.సహ చట్టం ప్రకారం ప్రజలు అడిగిన సమాచారం సంబంధిత అధికారులు ఇవ్వాలని ఆయన కోరారు

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నగరిగుట్ట ప్రాంతంలోని రాజారెడ్డి కాలనీలో డెంగ్యూ మాసోత్సవం మరియు "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ప్రభావం, నివారణ పద్ధతులు, మరియు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది. ఇంటింటా వెళ్లి ఫీవర్ సర్వే చేయడం, లార్వా సర్వేలు నిర్వహించడం జరిగింది. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి, లార్వా నివారణ చర్యలు చేపట్టారు. ప్రజలకు, వారింట్లో నీటి నిల్వను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం, కూలర్లను ఖాళీ చేయడం, నీటి తొట్టెలపై మూతలు పెట్టడం వంటి తగిన సూచనలు ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేష గిరి నాయక్,లక్ష్మి, స్వర్ణ మరియు ఆశా కార్యకర్త ఛాయదేవి పాల్గొన్నారు.

# శునకాలతో నరక యాతన

## నగరవాసుల బాధలు పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్ భాగ్యనగర్ కాలనీ మృత్యుంజయ కుంట శివాలయం పక్క వీధిలో సునకాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ సున్నకాలు విధుల్లో పోట్లాడుతూ ఇళ్లల్లోకి చొరపడు తున్నడంతో పిల్లలు పెద్దలు భయాందోళనలకు గురవుతు న్నారు, గుంపులు గుంపులుగా వీధుల్లో శునకాలు సంచరిస్తూ ప్రజలను వెంటపడుతున్నాయి, వాటిని తరిమేందుకు ప్రయత్నిస్తున్న వారిపై తిరగబడుతున్నాయి, మృత్యుంజయ కుంట, భాగ్యనగర కాలనీ, ఎన్జీవో కాలనీ, తదితర ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువైంది, పిల్లల చేతుల్లో ఏది ఉన్న లాక్కొని వెళ్తున్నాయి, శునకాలను పట్టుకొని సుదూర ప్రాంతాలకు తరలించాలని కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీర్ఘకాలికంగా సమస్య ఉన్న ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతు న్నారు ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు ఈ సమస్య నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు, ఈ విషయమై కడప కార్పొ రేషన్ మున్సిపల్,హెల్త్ ఆఫీసర్‌ను అనేకసార్లు కలవాలని ప్రయత్నించిన, చరవాణి ద్వారా ప్రయత్నించిన అందుబాటులో లేరు,

సూర్య
KADAPA కడప జిల్లా
12 - 07- 2025 శనివారం

# మత విద్వేష సినిమా 'ఉదయపూర్ ఫైల్స్'ను నిషేధించండి

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మత విద్వేషంతో నిర్మించిన 'ఉదయపూర్ ఫైల్స్' అనే హిందీ సినిమా ప్రదర్శనను వైయస్సార్ కడప జిల్లాతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ శుక్రవారం వైయస్సార్ కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం మత విద్వేషంతో ఇస్లాం మతం, హజరత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మహా ప్రవక్త జీవితం, వారి జీవిత భాగస్వాములను కించపరుస్తూ రూపొందించిన "ఉదయపూర్ ఫైల్స్, కన్నయ్య లాల్‌మర్డర్' అనే సినిమాను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఇస్లాం, ముస్లింలపై మత విద్వేషాన్ని రెచ్చగొడుతూ వారిపై దాడులకు పురికొల్పే విధంగా ఉదయపూర్ ఫైల్స్ సినిమా ప్రదర్శనను పూర్తిగా నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సినిమా రిలీజ్‌తో పాటుగా ఈ సినిమా ప్రదర్శనను రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేయాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో మతాల మధ్య చిచ్చుపెట్టే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జనతా పార్టీ వంటి మత విద్వేష సంస్థ, పార్టీలు మరోమారు ముస్లింలపై దాడులు, అఘాయిత్యాలకు పాల్పడే ప్రమాదం పొంచి ఉందని హెచ్చ రించారు. ఈ సినిమా పూర్తిగా చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సినిమా విడుదల, ప్రదర్శన ను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతులలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సినిమా ద్వారా ఇస్లాం మహా ప్రవక్త జీవితం పై దాడి చేయడమే కాకుండా ముస్లింల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారని దుయ్యబట్టారు. ఈ సినిమా కథ, కథనంలో ఇస్లాం సంస్కృతి, సంప్రదాయాల ను కించపరచడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ అభిముఖ బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఈ సినిమా నిర్మాణానికి సూత్రధారిగా ఉన్నారని విమర్శించారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం హామీలన్నీ అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి 30 వ డివిజన్ పాలెం పాపయ్య వీధిలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల అమలుపై విడమరచి చెప్పారు. దీపం టు పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి వినియోగదారునికి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయని, చెప్పారు. పెంచిన పెన్షన్లు ఒకటో తారీకు, ఆదివారం అయితే ఒకరోజు ముందే అందిస్తున్న ప్రభుత్వం ఒక్క కూటమి ప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చిందని ఆమె గుర్తు చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా చదువుకుంటున్న పిల్లలందరికీ, ఒక్కొక్కరికి రూ, 13000 తల్లుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని, చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్న ఉద్దేశంతోనే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. అనంతరం సంక్షేమ కార్యక్రమా లను, జరగబోయే అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ముందుగా డివిజన్ కు చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు.

# నూతన ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన ఎస్పీ అశోక్‌కుమార్

## ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు





**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ఒక బుల్లెట్ వాహనం, 15 – అపాచి ఆర్.టి.ఆర్ ద్విచక్ర వాహనాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. రోజురోజుకు నగరంలో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి అంతరాయం కలగకుండా చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని కడప ట్రాఫిక్ పియస్‌కి7, ప్రొద్దుటూరు ట్రాఫిక్ పియస్‌కి4, పులివెందుల ట్రాఫిక్ పి.ఎస్ కు 2, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలుకు ఒకొక్కటి చొప్పున నూతన వాహనాలు కేటాయించాం అన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని ఆశాభావంవ్యక్తం చేశారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వీటిని ప్రారంభించామని ఎస్పీ తెలి పారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ఎన్.సుధాకర్, మహిళాపిఎస్ డిఎస్పి ఇ.బాల స్వామి రెడ్డి, డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీం, కడప డిఎస్పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డిఎస్పి పి.భావన, మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, పులివెందుల డి.ఎస్.పి మురళినాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, ఆర్ఐలు వీరేష్, శ్రీశైలరెడ్డి, శివ రాముడు, కడప ట్రాఫిక్ సిఐ జావీద్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ దేవకిరణ్, కడప కమాండ్ కంట్రోల్ సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.




# రిమ్స్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్

**కడప సిటీ మెజర్ న్యూస్** కడప జిల్లా అధికార యంత్రాంగం రిమ్స్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఉదయం సిపిఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో రిమ్స్‌లో పర్యటన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వచ్చిన సమస్యలపై త్వరలో అధికారులకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. రిమ్స్‌లో ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని ఉపయోగించేలా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. మంచినీరు కావాలంటే క్యాంటిన్ల దగ్గరికి వెళ్లి 20 రూపాయలు చొప్పున కొనుక్కోవాల్సి వస్తుం దని ఇది ప్రజలకు భారంగా మారుతోందని ఆయన అన్నారు. రిమ్స్ బయట ఏర్పాటు చేసిన క్యాంటీన్లో కొన్ని క్యాంటీన్లు నెలలో 15 రోజులు, ఇంకొన్ని క్యాంటీన్లు 15 రోజులుగా విడగొట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, దీని కారణంగా సామాన్య ప్రజలు దోపిడీకి గురవుతున్నారని ఆయన తెలిపారు. తక్షణమే ఈ పద్ధతిని రద్దుచేసి అన్ని రూములలో వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణంలో పైపులు లీకేజీ కారణంగా బాగా దెబ్బతింటున్నాయని, వాటిని తక్షణమే రిపేర్లు చేసి భవన నిర్మాణాలు దెబ్బతినకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణంలో ఉన్న కిటికీ అద్దాలు కొన్ని ధ్వంసం అయ్యాయని, వాటిని రిపేర్లు చేయించి తక్షణమే ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాపుల వార్డు వద్ద లక్షల రూపాయలు ఖర్చు పెట్టి విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేశారని, దాన్ని వినియోగంలోకి తీసుకు రాకపోవడం వల్ల అది తుప్పు పట్టే ప్రమాదం ఉందని, దానిని తక్షణమే వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి దస్తగిరి రెడ్డి పార్టీ నాయకులు నరసింహ, జార్జి తిమ్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

## - డాక్టర్ సురేష్ బాబు , డాక్టర్ షేక్ రోషిణి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దువ్వూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నందు ప్రపంచ జనాభా దినోత్సవం, డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి హాజరై మాట్లాడుతూ జూలై 11వ తారీఖున ప్రతి సంవత్సరము జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం, ఆడపిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలనీ ఆడపిల్ల తల్లి కావడానికి శారీరికంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలని కోరుకోవాలి,అప్పుడే తల్లిబిడ్డ ఆరోగ్యముగా ఉంటారని మరి చిన్న వయసులో వివాహం చేయటం అనేది చట్టరీత్య నేరమని, అందుకు ఆడపిల్ల తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లి చేయకూడ దని, బాల్యవివాహాల వలన కలిగే నష్టాలను గురించి వివరించారు. ఆడపిల్ల మానసికముగా, శారీరకం గా, ఆరోగ్యకరంగా భాగున్నప్పుడే బిడ్డకు మంచిగా జన్మనిస్తుంది అని అప్పుడే ప్రపంచ మంతయు ఆరో గ్యంగా ఉంటుందని వివరించారు ప్రతితల్లి బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని మొదటి బిడ్డ బడికి పోయాక రెండో బిడ్డ రావాలి. ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా విరోచనాలు వాంతులు అయ్యే అవ కాశం ఉందన్నారు. డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి రాజగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసిబ్బంది హెల్త్‌సూపర్వైజర్ సువర్ణ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు

# డ్రాగన్ పండు... ప్రయోజనాలు మెండు

## ఆరోగ్యకరమైన డ్రాగన్ ఫ్రూట్ పై ఆసక్తి అధికం

## మండల వ్యాప్తంగా పలుచోట్ల డ్రాగన్ ఫ్రూట్ తోటలు ఏర్పాటు

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** డ్రాగన్ ఫ్రూట్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు. ఈ ఫ్రూట్ తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు చాలా పొందవచ్చు అని తెలియజేస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్ అనేది రుచికి తీపికి కొంచెం పుల్లగా ఉండే పండు ఇది చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ వల్ల శరీరానికి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ పండులో విటమిన్ సి విటమిన్ బి1 బి2 బి3, ఐరన్ మెగ్నీషియం, క్యాల్షియం ఫాస్ఫరస్ వంటి ముఖ్యమైన విటమిన్లు ఖనిజాలు పుష్కలంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన శరీరంలో నిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

జీర్ణక్రియ మెరుగుదల, మధుమేహం నివారణ డ్రాగన్ ఫ్రూట్ లో ఫైబర్ ప్రో బయోటిక్స్ లు ఉంటాయి ఇవి జీర్ణ సమస్యలను మలబద్ధకాన్ని నివారిస్తాయి. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యకరంగా ఉంచుతాయి రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తాయి గుండె ఆరోగ్య కరంగా పనిచేయడానికి దోహదపడతాయి. రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పూర్తిగా తగ్గిస్తుంది. ఈ ఫ్రూట్ ను తీసుకోవడం వలన శరీరంలో చక్కర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతను కూడా పెంచుతుంది మధుమేహం లేని వారికి ఇది షుగర్ వచ్చే ప్రమాదం పూర్తిగా నివారిస్తుంది బరువు తగ్గడానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది

**ఎముకలు దృఢత్వం.. అధికం**

ఈ డ్రాగన్ ఫ్రూట్ లో మెగ్నీషియం, బాస్వరం ఉండటం వల్ల ఎముకలు



బలంగా తయారవుతాయి కీళ్ల నొప్పులు పూర్తిగా తగ్గించడంలో ఈ దోహదపడుతుంది. విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మానికి కాంతిని ఇస్తాయి ముఖం అందంగా కనిపించేలా కూడా చేస్తాయి. క్యాన్సర్ ను పూర్తిగా నివారిస్తుంది ఇది శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ ను నాశనం చేసి క్యాన్సర్ను అల్జి మర్స్ ఒంటి వ్యాధులు రాకుండా సహాయపడతాయి రక్తహీనతను తగ్గించే ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనత తగ్గించడం దోహదపడతాయి.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**కలసాపాడు, మేజర్‌న్యూస్ :** శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ జనాభా దినోత్సవం మరియు డ్రై డే ఫ్రైడే జరపడం అయినది ఈ కార్యక్రమంలో డాక్టర్ యం సి శైలజ మరియు కంభంపాటి సాయి తేజ మాట్లాడుతూ జులై 11 వ తారీఖున ప్రతి సంవత్సరము జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం,జనాభా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని జనాభా పెరుగుదల వలన కలిగే ఆర్థిక మరియు వనరుల కష్టాలు నష్టాలను గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో ఆడపిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలనీ ఆడపిల్ల తల్లి కావడానికి శారీరికంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలని కోరుకోవాలి,అప్పుడే తల్లి బిడ్డ యొక్క ఆరోగ్యముగా ఉంటారని మరి చిన్న వయసులో వివాహం చేయటం ఉన్న చట్టరిచ్ నేరమని అందుకు ఆడపిల్ల తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని బాల్య వివాహాల వలన కలిగే కష్టాలు నష్టాలను గురించి వివరించారు. ఆడపిల్ల మానసికముగా శారీరకంగా ఆరోగ్యకరంగా భాగున్నప్పుడే బిడ్డకు మంచి జన్మనిస్తుంది అని అప్పుడే ప్రపంచమంతయు ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు ప్రతి తల్లి బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని మరియు మొదటి బిడ్డ బడికి పోయాక రెండో బిడ్డ రావాలి ఒడికి అని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని అక్కడ వారికి ఆరోగ్య బోధనం చేశారు. ప్రపంచంలో బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అరికట్టాలని బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా కలిగే దుష్పరిణామాలను తల్లిదండ్రులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సలహాలు సూచనలు, ఇవ్వడం అయినది. వాతావరణ మార్పుల కారణంగా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా విరోచనాలు వాంతులు అయ్యే అవకాశాలు





ఉంటాయి కనుక ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బం, ఆశ గ్రామాల్లో తిరిగి అంటూ వ్యాధులు వచ్చే కష్టనష్టాలను గురించి, వాటిని రాకుండా చూసుకోవాలని పేర్కొనడమైనది మరియు ప్రతి విద్యార్థిని విద్యార్థులు భోజనం ముందు భోజనం తర్వాత బహిర్గ భూమి వెళ్ళినప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని ప్రతి బేస్తవారము రక్తహీనతకు ఐరన్ మాత్రలు మింగాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియ జేయడమైనది స్కూల్ పిల్లలు మరియు ఆరోగ్య సిబ్బందితో ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతిజ్ఞ, ర్యాలీలు సమావేశాలు చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం. సి. శైలజ, డాక్టర్ కంభంపాటి సాయి తేజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు హెల్త్ ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పిన్న వయసులో వివాహాలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు

**డాక్టర్ చెన్నారెడ్డి ఉద్ఘాటన..**

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ చెన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. చిన్న వయసులోనే వివాహాలు చేసుకోకూడదని ఆరోగ్య పరంగా అనేక సమస్యలు వస్తాయని స్త్రీ కి వివాహ వయస్సు 21 సంవత్సరాలు పురుషునికి 24 సంవత్సరాలు ఉన్నప్పుడు వివాహం చేయడము వలన మానసికంగా మరియు ఆరోగ్యంగా ఉంటారని ఒకరు లేదా ఇద్దరు పిల్లలు మాత్రమే కనడం వలన ఆ కుటుంబం ఆరోగ్యంగా మరియు ఆర్థికంగా బాగుంటుందని తెలిపారు. బిడ్డకు బిడ్డకు మధ్య అంతరము కొరకు తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులు వాడాలని అంతరం 3 సంవత్సరాలు ఉంటే పిల్లలు మానసికంగా మరియు ఆరోగ్య ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎమ్ పి హెచ్ ఓ రామ ప్రతాప్, పిహెచ్ఎన్ మార్గరేట్, ఎమ్‌పిహెచ్ ఎస్. రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ స్టాఫ్ నర్స్ సౌజన్య, ఫార్మాసిస్ట్ నీరజ, సి. హెచ్. ఓ. సరోజ, ఎల్ టీ రేష్మా, ఏ.ఎన్.ఎమ్. సంధ్య, నీలావతి ఎఫ్.ఎన్.ఓ. షాకీరా పాల్గొన్నారు.





## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా సిపిఐ మహాసభలు

**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా జూలై 22 నుండి 24 వరకు బద్వేల్లో జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 24 వరకు చండీగర్‌లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని శుక్రవారం స్థానిక షాది ఖానాలో జరిగిన సిపిఐ కమలాపురంలో జరిగిన ఏరియా మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెలికితీత, పన్నుల తగ్గింపు, జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యింది. పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను సమూలంగా మార్చి శ్రమజీవులను దోపిడీ చేసేందుకు ద్వారాలు తెరిచింది. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కులగణనపై కుట్రలు చేస్తూ సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యంచేసి, ప్రైవేట్ యూనివర్సిటీల పేరుతో అమ్మకానికి పెట్టడమే కాకుండా విద్యార్థుల మెదళ్ళలో మతవిద్వేషాలను చొప్పిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకంపెనీలకు కట్టబెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నది. ఆయుష్మాన్ భారత్ నిధులు తగ్గించి అందరికీ వైద్యం అందించకుండా యోగా పేరుతో మోసం చేస్తోంది. పౌరసత్వం పేరుతో మైనారిటీలపై, సనాతనం పేరుతో దళితులపై దాడులు, బాలికలపై అత్యాచారాలు, మహిళలపై వేధింపులు పెరిగాయి. ప్రజలు, ప్రజా సమస్యలను పక్కకునెట్టి కులమతాల పేరుతో భావం, భాష, దేవుడు, దేశభక్తి పేరుతో తిండి, బట్టలపై ఆంక్షలు పెట్టి వైషమ్య రాజకీయాలను చేస్తున్నది. రాజ్యాంగంపై రాద్ధాంతం చేస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను, ఎలక్షన్ కమీషన్, న్యాయస్థానాలను, మీడియాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ప్రశ్నించే పార్టీల, రాష్ట్రాలపై అక్రమ కేసులు పెట్టి ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతోంది. పహల్గాంలో దాడికి పాల్పడిన పరాయిదేశ తీవ్రవాదులను మట్టుబెట్టలేని ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో పుట్టి పెరిగిన మావోయిస్టులను, గిరిజనులను కాల్చిచంపి అటవీ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతోంది. విభజన హామీలు అమలుచేయకుండా ఎగువబద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా, బ్రిజేష్కుమార్ ట్రిభ్యునల్ తీర్పు యధావిధిగా అమలుచేయాలంటూ కృష్ణా జలాల పున:సమీక్ష పేరుతో రాష్ట్రానికి, కరువుపీడిత రాయలసీమకు తీవ్ర అన్యాయానికి ఒడిగట్టింది. నిత్యం కరువులతో తల్లడిల్లుతున్న సీమగొంతు తడిపేందుకు పెండింగులో ఉన్న గాలేరి-నగరి, హంద్రీ-నీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలోని గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాళెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మంసాగర్, ఎస్ఆర్ 1,2, బుగ్గవంక ప్రాజెక్టులు పూర్తిచేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసచర్యలు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిధులు, నికరజలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటుచేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగా నడిచిన చెన్నూరు చెక్కెర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్మిల్, దాణ ఫ్యాక్టరీ, సహకార రంగాలను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి (సహజవనరులు, నీళ్లు, కరెంటు, భూమి, రోడ్డు, రైల్వే, ఎయిర్‌పోర్టు అన్నివిధాల అవకాశాలు ఉన్నప్పటికీ) అవకాశవాద, ఆధిపత్య రాజకీయాల మధ్య పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి . గుంటి వేణుగోపాల్. వెంకట శివ . ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వరావు కమలాపురం మండల కార్యదర్శి పళ్ళ వరప్రసాద్ వల్లూరు మండల కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి చెన్నూరు మండల కార్యదర్శి సుహాసిని ఏరియా కార్యవర్గ సభ్యులు గంగయ్య వరలక్ష్మి అనిత సుమన్ రాయప్ప మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగస్థులకు ఘన సన్మానం

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె గ్రామ సచివాల యంలో ఎంపీడీవో మహబూబ్ బీ అధ్యక్షన జరిగిన ఎగువ తంబళ్లపల్లె సచివాలయంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న నలుగురు సచివాలయ ఉద్యోగస్థులకు శుక్రవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి పాండురంగాచారి మరియు అగ్రికల్చర్ ముని కుమారి మహిళా పోలీస్ సాలమ్మ సర్వేర్ నారాయణ వీరందరికీ ఆయకట్టు ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కలిసి పూల మాలలు శాలువాలతో సన్మానించారు ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగుకి బదిలీలు అనేది సర్వీస్ లో ఉండే ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు అని అన్నారు బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు ప్రతి ఉద్యోగి మంచి పేరు తెచ్చుకొని ప్రజలకు అందుబాటు ఉండి ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకున్నప్పుడే మనకు ప్రజల చేత ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉంటాయని ఎంపీడీవో తెలిపారు ఆయకట్టు ప్రెసిడెంట్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇంత కాలం ఎగువ తంబళ్లపల్లె గ్రామ సచివాల యంలో పంచాయతీ కార్యదర్శి పాండురంగ చారి , ., మహిళా పోలీస్ సాలమ్మ, సర్వేర్ నారాయణ అగ్రికల్చరల్ అసిస్టెంట్గా ముని కుమారి చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం గర్వకారణ మని అన్నారు. ఎక్కడికి వెళ్లిన ఇలాగే క్రమశిక్షణతో పనిచేస్తారని కోరుకుంటూ వారి తల్లిదండ్రు లకు మంచిపేరు తేవాలని కోరుకొంటూ పిడుగుపల్లె పంచాయతీ సెక్రటరీ మహేష్ మాట్లాడుతూ నా మిత్రుడు పాండురంగాచారి బదిలీపై వెళు తున్న సందర్భంగా మేమిద్దరం కలిసి దాదాపు ఐదు సంవత్సరాలు పని చేసినాము



ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బీ డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దేశ్వర రెడ్డి ఏఎన్ఎం షాహిని డిజిటల్ అసిస్టెంట్ రాహుల్ లైన్ మాన్ దస్తగిరి డీలర్ దాదా హయత్ నాగ శేషు తిరుపతి రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ బోయిల్ల రాజు తెల్ల గొర్ల శ్రీనివాసులు నాని రవి కృపాకర్ రాజు జి ఓబులేష్ కిరణ్ కుమార్. మార్కె మధు ఎగువ తంబళ్లపల్లె దిగువ తంబళ్లపల్లె సింగరాయపల్లె టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది వైసిపి నాయకులు సింగరయ్య అంకిరెడ్డి ప్రజలు పాల్గొన్నారు

## శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన గాయత్రీ దేవి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వసంత పేట రామేశ్వరం రోడ్ లోని శ్రీ యోగి వేమన గాయత్రి దేవి మందిరంలో శుక్రవారం ఆషాడమాసం సందర్బంగా శ్రీ గాయత్రి అమ్మవారికి శాకంబరీ అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నారాయణమ్మ కూరగాయలు, ఆకు కూరలు, పండ్లతో ప్రత్యేకంగా శాకంబరీ అలంకారం నిర్వహించడంతో పాటు 108 సార్లు గాయత్రి మంత్రం భక్తులతో జపించి, పూజ నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో అవగాహనా ర్యాలీ మరియు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై 11 న జరుపుకునే వార్షిక కార్యక్రమం అని, ఇది ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుందని, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం మరియు మానవ హక్కులు వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజల అవగాహన పెంచడం ప్రపంచ జనాభా దినోత్సవం లక్ష్యం అని, జనాభా పెరుగుదల వలన కలిగే ఆర్థిక మరియు వనరుల కష్టాలు నష్టాలను గురించి తెలియచేస్తూ ఆడపిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలనీ ఆడపిల్ల తల్లి కావడానికి శారీరికంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలని కోరుకోవాలని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యముగా ఉంటారని, మరి చిన్న వయసులో వివాహం చేయటం చట్టరిత్యా నేరమని, ఆడపిల్ల తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని, బాల్య వివాహాల వలన కలిగే కష్టాలు నష్టాలను గురించి వివరిస్తూ ఆడపిల్ల మానసికముగా శారీరకంగా ఆరోగ్యకరంగా భాగున్నప్పుడే బిడ్డకు మంచి జన్మనిస్తుంది అని, ప్రతి తల్లి బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని మరియు మొదటి బిడ్డ బడికి పోయాక రెండో బిడ్డ రావాలి ఒడికి అని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని, ప్రపంచంలో బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అరికట్టాలని బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా కలిగే దుష్పరిణామాలను తల్లిదండ్రులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.లఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా4 మౌనిక, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సూపర్ వైజర్ జయమ్మ, సి ఓ లు సుబ్బారెడ్డి, శ్రీదేవి, నాగజ్యోతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి
### జిల్లా మలేరియా అధికారి మనోరమ

**కడప టౌన్ మేజర్ న్యూస్:** నగరంలోని బుడ్డాయపల్లి లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి మనోరమ పాల్గొని ప్రజలకు మలేరియ, డెంగీ జ్వరాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారానికి ఒకసారి ఇళ్ల లోని తొట్లు,కుండలు, బానలు, కూలర్లు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. డెంగీ, మలేరియ జ్వరాలకు సంబందించిన రక్త పరీక్షలు రిమ్స్,మీకు దగ్గర లోని గవర్నమెంట్ ఆసుపత్రి లో ఉచితంగా చేస్తారని వినియోగించుకోవాలని చెప్పారు. తరువాత గ్రామం లో పర్యటించి దోమ లార్వాలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి అసిస్టెంట్ మలేరియా అధికారి, నాగలక్ష్మి రెడ్డి సబ్ యూనిట్ అధికారి, శంకర్ రెడ్డి , సుబ్రహ్మణ్యం ఆరోగ్య విస్తరణ అధికారులు, ఏఎన్ఎం లు,ఆశాలు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పనిచేసే నాబార్డ్

## నేడు నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నాబార్డ్ స్థాపక దినోత్సవం జూలై 12న జరుపుకుంటారు. 1982 జూలై 12న నాబార్డ్ స్థాపించబడింది.

వివరణ:

జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు భారతదేశంలో ఒక అభివృద్ధి బ్యాంకు. ఇది గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పనిచేస్తుంది. ఈ బ్యాంకు 1982 జూలై 12న స్థాపించబడింది. కాబట్టి, ప్రతి సంవత్సరం జూలై 12న నాబార్డ్ స్థాపక దినోత్సవం జరుపుకుంటారు. **స్థాపన:** 1982 జూలై 12న పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించబడింది. ప్రధాన **లక్ష్యం:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం మరియు వ్యవసాయం మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహించడం. **పని:** గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రుణాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరియు ఇతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తుంది. **ఇతర వివరాలు:** నాబార్డ్ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది, వీటిలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, స్వయం సహాయక బృందాల కార్యక్రమం, మరియు ఇతర గ్రామీణ రుణ కార్యక్రమాలు ఉన్నాయి.

**ప్రస్తుత ఛైర్మన్: షాజీ కె.వి, ప్రధాన కార్యాలయం: నాబార్డ్ భారత ప్రభుత్వానికి చెందినది. ముంబైలో ప్రధాన కార్యాలయం ఉంది.**

**నాబార్డ్ యొక్క ప్రధాన విధులు:గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు రుణాలు:**

వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, హస్తకళలు, మరియు గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలకు రుణాలు మంజూరు చేస్తుంది.

**గ్రామీణాభివృద్ధికి ఆర్థిక సహాయం:**

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలు చేస్తుంది.

**పర్యవేక్షణ:**

రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పర్యవేక్షిస్తుంది.

**అభివృద్ధి కార్యక్రమాలు:**

గ్రామీణ ప్రాంతాలలో స్థిరమైన అభివృద్ధి కోసం కార్యక్రమాలను అమలు చేస్తుంది.

**సలహా మరియు శిక్షణ:**

గ్రామీణ ఆర్థిక సంస్థలకు సలహాలు మరియు శిక్షణ ఇస్తుంది.

**రీఫైనాన్సింగ్**

గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ప్రోత్సహించడానికి పెట్టుబడి మరియు ఉత్పత్తి క్రెడిట్‌ను అందించే సంస్థలకు నాబార్డ్ ఒక అత్యున్నత ఆర్థిక సంస్థగా పనిచేస్తుంది. ఇది క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనులలో నిమగ్నమైన అన్ని సంస్థల గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలను సమన్వయం చేస్తుంది మరియు భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు విధాన రూపకల్పనకు సంబంధించిన ఇతర జాతీయ స్థాయి సంస్థలతో సంబంధాలను కొనసాగిస్తుంది. ఇది ప్రపంచ బ్యాంకు మరియు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి రాష్ట్ర సహకార వ్యవసాయం మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, మరియు ఆర్బీఐ ఆమోదించిన ఇతర ఆర్థిక సంస్థలకు నిధులను తిరిగి అందిస్తుంది. పెట్టుబడి క్రెడిట్ యొక్క అంతిమ లబ్ధిదారులు వ్యక్తులు, భాగస్వామ్య సంస్థలు, కంపెనీలు, ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్లు లేదా సహకార సంఘాలు కావచ్చు, ఉత్పత్తి క్రెడిట్ సాధారణంగా వ్యక్తులకు ఇవ్వబడుతుంది.

**బ్యాంకింగ్ పర్యవేక్షణ**

నాబార్డ్ రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పర్యవేక్షిస్తుంది. మరియు ఈ బ్యాంకుల చట్టబద్ధమైన తనిఖీలను నిర్వహిస్తుంది. ఇది పర్యవేక్షణ, పునరావాస పథకాలను రూపొందించడం, క్రెడిట్ సంస్థల పునర్నిర్మాణం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం వంటి క్రెడిట్ డెలివరీ వ్యవస్థ యొక్క శోషణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సంస్థాగత నిర్మాణం వైపు చర్యలు తీసుకుంటుంది. ఇది దాని ద్వారా తిరిగి ఆర్థిక సహాయం చేయబడిన ప్రాజెక్టుల పర్యవేక్షణ మరియు మూల్యాంకనాన్ని కూడా చేపడుతుంది .

**అభివృద్ధి :** నాబార్డ్ ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజ్ ప్రోగ్రామ్'కు కూడా ప్రసిద్ధి చెందింది, ఇది భారతదేశ బ్యాంకులు స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వడానికి ప్రోత్సహిస్తుంది. ఎస్ హెచ్ జిలు ప్రధానంగా పేద మహిళలతో కూడి ఉన్నందున, ఇది సూక్ష్మ ఆర్థిక సహాయం కోసం ఒక ముఖ్యమైన భారతీయ సాధనంగా అభివృద్ధి చెందింది . మార్చి 2006 నాటికి, 3.3 కోట్ల సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 22 లక్షల ఎస్ హెచ్ జి లను ఈ కార్యక్రమం ద్వారా క్రెడిట్‌తో అనుసంధానించాల్సి వచ్చింది. నాబార్డ్ సహజ వనరుల నిర్వహణ కార్యక్రమాల పోర్ట్‌ఫోలియోను కూడా కలిగి ఉంది, ఈ ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధుల ద్వారా వాటర్‌షెడ్ అభివృద్ధి, గిరిజన అభివృద్ధి మరియు వ్యవసాయ ఆవిష్కరణ వంటి విభిన్న రంగాలను కలిగి ఉంటుంది.

సూర్య www.suryaa.com
శనివారం 12 జూలై 2025

# రాజధానిపై ఉన్న శ్రద్ధ... వెనుకబడిన ప్రాంతాలపై శ్రద్ధ ఎక్కడ

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఖజానాను కేవలం అమరావతి రాజధాని పేరుతో ఒకే చోట ఖర్చు చేస్తూ వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ వాపోయారు. శుక్రవారం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం కడప నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాలతో పాటు ఒంగోలు ప్రకాశం జిల్లా నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాయలసీమ మరియు వెనుకబడిన ప్రాంతాల అవసరం ఉంటుందని, అధికారంలోకి వచ్చాక రాయలసీమ అభివృద్ధిపై కొంచెం కూడా చిత్తశుద్ధి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహానాడు వేదికగా రాయలసీమ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా, నెల రోజుల్లో కడప ఉక్కు పరిశ్రమ పనులు జరుగుతాయని చెప్పిన ముఖ్యమంత్రి మాట ఎక్కడ అని వారు ప్రశ్నించారు. రాష్ట్ర సంపాదనంతా ఒకే ప్రాంతంలో ఖర్చుపెడితే మిగతా ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రికి పట్టదా అని వారు వపోయారు. వెనకబడిన రాయలసీమతో పాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాక రైతాంగం అష్ట కష్టాలు పడుతున్నారని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం జిల్లాతో పాటు కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాల రైతాంగానికి త్రాగునీరు మరియు సాగునీరు అందే అవకాశం ఉందని ప్రాజెక్టుల పూర్తి నిర్మాణానికి కృషి చేయకుండా కేవలం రాజకీయ లాభాల కోసం అమరావతి వైపు ముగ్గు చూపడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు పడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అన్ని ప్రాంతాలలో సదస్సులు నిర్వహించి ప్రజలలో చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తున్నట్లు వారు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రాయలసీమతో పాటు ప్రకాశం నెల్లూరు జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధించాలని లేకుంటే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు అనంతపురం జిల్లా నుండి నారాయణరెడ్డి మరియు ఎన్ వి రమణ, నెల్లూరు జిల్లా నుండి మాలకొండయ్య, అన్నమయ్య జిల్లా నుండి శివయ్య సిఆర్వి ప్రసాద్,,గుర్రప్ప,అంజి, రవి శంకర్ రెడ్డి,జయవర్ధన్, ప్రభాకర్ రెడ్డి, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యమైన కుటుంబం అభివృద్ధికి సోపానం

## ర్యాలీలో డిఎంహెచ్ఓ డా.నాగరాజు




కడప టౌన్, మేజర్ న్యూస్: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు డిఎంహెచ్ఓ డాక్టర్ కె.నాగరాజు ర్యాలీని ప్రారంభించడం జరిగినది. "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం" అనే నినాదంతో ఐటిఐ సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించారు. తదుపరి ఐటిఐ సర్కిల్ దగ్గర మానవహారముగా ఏర్పడి బాల్య వివాహాల వలన వచ్చుఆరోగ్య సమస్యలు, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతుల గురించి, మాతా శిశు మరణాలను గురించి, లింగ నిష్పత్తి గురించి, ఆరోగ్యవంతమైన కుటుంబం ఉంటే ఆరోగ్యమైన సమాజం ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రజలకు తెలిపారు.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ ,డిపిఎంఓ డా. శశిభూషణ్, డి.ఎల్.ఎ.టి.ఓ రవి, ఎస్.ఎం.ఓ. డా.వెంకట చంద్రారెడ్డి,ఆర్.బి.ఎస్కే సమన్వయకర్త డా.రమేష్ అర్బన్ నోడల్ అధికారి డా.ఉబేదుల్లా, డెమో భారతి,ఎస్.ఓ. రమేష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, గీతాంజలి నర్సింగ్ కాలేజీ, సోనియా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలిదండ్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ పై రైతులకు శిక్షణ

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ 2025%-%26 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రైతు సేవా కేంద్రంలో రైతుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ మరియు ఎంకే ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ. అలవలపాటి, రమాదేవి ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి, ఎంకేఅగ్రోటెక్ గ్రూప్ స్టేట్ హెడ్ మురళి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ పంట నాటేందుకు ప్రోత్సాహకంగా ప్రభుత్వము తరపున ప్రతి హెక్టారుకు రూ. 29,000/- వరకు సబ్సిడీ లభిస్తుంది. మొక్కల నిర్వహణకు మరియు అంతర పంటల సాగుకు ప్రతి సంవత్సరం రూ. 10,500/-చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందుతుంది అని రైతులకు వివరించారు. అలాగే ఎవరైనా రైతులు ఇంట్రెస్ట్ ఉంటే ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఎంకే అగ్రొటెక్ లిమిటెడ్ కంపెనీతో ఉద్యాన శాఖ ఎం ఓ యు, కుదుర్చుకుంది ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు లింగాల మండలంలోని అన్ని గ్రామాలను సందర్శించి రైతులకు నాణ్యమైన మొక్కలు అందిస్తామన్నారు.లింగాల మండలం వాతావరణ పరిస్థితులు ఆయిల్ ఫామ్ పంటకు అనుకూలంగా ఉన్నాయని శాస్త్రవేత్తల సర్వే ద్వారా ధృవీకరించబడిందని, అందుకే నీటి లభ్యత ఉన్న రైతులు నిర్భయంగా ఈ పంట సాగులో ముందుకు రావాలని వారు రైతులకు సూచించారు. ఎంకే అగ్రో టెక్ ప్రతినిధి మురళి,మాట్లాడుతూ ఆయల్ ఫామ్ మొక్కలను



ఎకరాకు 57 మొక్కల చొప్పున త్రిభుజాకార పద్ధతిలో నాటాలి ఈ మొక్కలు మూడేళ్లలో పంట ఇవ్వడం ప్రారంభిస్తాయి వీటి జీవితకాలం 35 నుంచి 40 సంవత్సరాల వరకు ఉంటుందిఅని వారు రైతులకు తెలిపారు. అదేవిధంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి మండలంలో ఆయిల్ ఫామ్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. రైతులు తమ పంటను అక్కడకు తీసుకెళ్లిన తర్వాత తూకం వేసి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం చెల్లింపులు ఆన్లైన్ ద్వారా రైతులకి అందిస్తాంఅని రైతులకు వివరించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఒక టన్ను ఆయిల్ ఫామ్ ధర రూ. 20,890/-గా ఉంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అసిస్టెంట్లు జగదీశ్వర్ హుస్సేను వెలిదండ్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నేడు లింగాల మండల వ్యాప్తంగా సబ్ స్టేషన్లలో కరెంట్ అంతరాయం

లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మరియు వేలిదండ్ల విద్యుత్ ఏఈ మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా నేడు అనగా 12.7.2025 వ తేదీ అనగా, శనివారం మెయింటెన్ వర్క్ జరుగుతున్న కారణంగా ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు మండలంలోని అన్ని సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున రైతులందరూ సహకరించవలసినదిగా కోరారు. రైతులు ఆ టైమింగ్ లో ఏదైనా నారు నాటు గుండె అవకాశాలు ఉంటే టైం మార్చుకోవాలని విద్యుత్ ఏయి రైతులకు తెలిపారు.

# కామసముద్రం పాఠశాల నుండి బదిలీ ఉపాధ్యాయునికి సన్మానం



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని కామసముద్రం గ్రామ పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీలలో భాగంగా ఎంపీపీస్, కోమన్నూతల పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి కి కామసముద్రం పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఆయనకి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. అలాగే బదిలీ పొందిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలోని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని కష్టపడి చదవాలని పాఠశాలకు మరియు ఉపాధ్యాయులకు అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చేలా చూడాలని విద్యార్థులకు ఆయన వివరించారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి బహుకరణ

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కే సుంకేసుల గ్రామ దళితవాడలో గురు పౌర్ణమి సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించిన బాలవికాస్ పాఠశాలలోని విద్యార్థి విద్యార్థినిలకు ఐ టిడిపి నాయకుడు పాపన మల్లికార్జున రెడ్డి, రాజేశ్వరిలు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో ఖాజీపేట మండలం సుంకేసుల ఎస్సీ కాలనీలో శ్రీరామాలయం నిర్మించడం జరిగిందని వ్యాస పౌర్ణమి సందర్భంగా రామాలయా ఆవరణ లో బాలవికాస్ స్కూలు చిన్న పిల్లలకు ప్రారంభించడం పిల్లలకు తనకు చేతనైన విధంగా విద్యా సామాగ్రిని పలకలు, బలపాలు, నోట్ బుక్కులు, పెన్ను పెన్సిల్ లబ్బర్లు మెండర్ లు అందించడం ఆనందంగా ఉంద న్నారు. ఈ బాల వికాస్ పాఠశాలలో సాయంత్రము ఐదు గంటల నుండి 7 గంటల వరకు ప్రతిరోజు స్కూల్ నుండి వచ్చిన పిల్లలు హోంవర్క్ తో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి మాతాజీ కనక రత్నమ్మ పిల్లలకు ఆటలు పాటలు నేర్పిస్తారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకొని సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాల వికాస్ జిల్లా ఉపాధ్యాయ సంయోజిక్ ఎన్ లక్ష్మీనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగశివారెడ్డి అర్చక స్వామి సి. కె వెంకటేష్, మండల కమిటీ సభ్యులు వి.తిరుపాలయ్య మైదుకూరు ఖండ ధర్మ ప్రచారక్ డి సుబ్రమణ్యం, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్న రితీష్ కుమార్ రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం ఎగువ తంబళ్ల పల్లె గ్రామంలోని పొగాకు రైతులు పొగాకు కంపెనీ వారు రైతుల వద్ద నుండి కొనుగోలు చేయక పోవడం కారణంగా రైతులందరూ బద్వేలు టీడీపి ఇన్చార్జి కొనిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డి కి అలాగే మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కు రైతుల బాధలు వారి దృష్టికి తీసుకుపోగా దీనిపైన రితీస్ రెడ్డి గట్టి ప్రయత్నం చేసి ప్రభుత్వ అధికారులకు తెలియజేసి కంపెనీవారు కొనే విధంగా మార్గం సుఖమం చేశాడు నిన్నటి రోజు రైతుల నుంచి దాదాపు 300 పైచిలుకు ఘట్టాలు కంపెనీ వారు కొనుగోలు చేయడం జరిగినది. ఎగువ తంబళ్లపల్లె రైతులు రితీష్ రెడ్డికి విజయమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే రైతులందరూ మిగిలినటువంటి పొగాకు కట్టలు కంపెనీ వారు కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

## శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్న సత్రంలో నిత్య అన్నదానం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్నదాన సంఘము నందు ప్రతిరోజు నిత్య అన్నదానం జరుగునని భక్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీకరించాలని అన్నదాన సంఘం చైర్మన్ శ్రీనివాస్ రాయల్ (అశోక్ )తెలిపారు. విశ్వా వసు నామ సంవత్సరం ఆషాడమాసం గురు పౌర్ణమి సందర్భంగా మధ్యాహ్నం భోజనం రాత్రి అల్పాహారం శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సేవా సంఘం లో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మేనేజర్ కొక్కు రవి రాయల్ , సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆయిల్ ఫామ్ తోటను సందర్శించిన ఉధ్యాన శాఖ డైరెక్టర్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలం నంద్యాలంపేట గ్రామ పరిధిలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను గౌరవ ఉద్యాన శాఖ డైరెక్టర్ వారు డాక్టర్ కే శ్రీనివాసులు గారు సందర్శించి రైతులతో ముఖాముఖి కార్యక్రమ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలలో అంతర పంటల వేసే రైతులకి ప్రభుత్వం ప్రోత్సాహకం ఇస్తుందని అంతర పంటలు సాగు చేసుకోవాలని తెలియపరిచారు మరియు మండలంలో సాగుచేసే వివిధ పంటల గురించి రైతులతో చర్చించారు. సాగు చేసే ప్రతి పంటను - పంట లో నమోదు చేయాలని ఉద్యాన సహాయకులకు సూచించారు.బిందు సేద్యంలో ఆటోమేషన్ గురించి రైతులతో చర్చించారు ఆటోమేషన్ను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతు బీరం వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి పి.రవిచంద్రబాబు గారు,జిల్లా సూక్ష్మ నీటిపారుదల పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి గారు, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ నుండి పి . ఎం కొండారెడ్డి మైదుకూరు ఉద్యాన అధికారి సి రామకృష్ణ గారు మరియు ఉద్యాన సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు డబ్బాలు కొట్టుకోవడం మానుకోవాలి

### వైయస్సార్ ఎస్యు విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఐఏఎస్ అధికారులు తెలివితేటలతో రూపుదిద్దుకున్నటువంటి ప్రభుత్వ పథకాలకు తన కొడుకే సృష్టికర్త అంటూ చంద్రబాబు డబ్బాలు కొట్టుకోవడం మానుకోవాలని వైయస్సార్ ఎస్యు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త, కమలాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి, కడప నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు శివ రెడ్డి లు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం రూపకర్త తన కుమారుడు లోకేష్ అంటూ డబ్బాలు కొట్టుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందంటూ వారు అభివర్ణించారు. ఐఏఎస్ అధికారుల అపారమైనటువంటి అనుభవంతో తెలివితేటలతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో పనిచేస్తూ అహర్నిశలు కష్టపడి పథకాల రూపంలో మేధస్సును పెడుతుంటే ఆ క్రెడిట్ అంతటినీ తన కుమారుడు లోకేసే అంటూ ఆయన చెప్పుకోవడం చూస్తుంటే ఈ ముఖ్యమంత్రి సూర్యచంద్రాజులకు సైతం స్వయంప్రకాష్ట శక్తిని నేనే కనిపెట్టి వారిని ప్రకాశించండమని చెప్పినట్టు అయినా ప్రజలను నమ్మించగల మోసకారి చంద్రబాబు అని మండిపడ్డారు. గతంలో ఇలానే బ్యాడ్మింటన్ పీవీ సింధు మెడల్ సాధించినటువంటి నేపథ్యంలో ఆవిడకు బ్యాడ్మింటన్ కోర్సు కోర్స్ నేర్చుకోవాలి అని నేటి ముఖ్యమంత్రి ప్రేరేపించాను అంటూ ప్రగల్బాలు పలకడం మనం చూసాము ఇటువంటి మోసగారి గడిచినటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఉన్నటువంటి స్కీములకు కేవలం పేర్లు మాత్రమే మార్చుగలిగాడు గానీ ప్రజల మనసుల్లో ఉండి అమ్మ ఒడి అనేటువంటి పేరును ఎప్పటికీ చేరిపి వేయలేరని మేము తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలని ముఖ్య ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి అనేకమైనటువంటి పథకాలకు కేవలం పేర్లు మారుస్తూ వాటిని అదే విధంగా అమలు చేస్తున్నందుకు.ఈ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. కాబట్టి రానున్నటువంటి ఎన్నికల్లో వైస్సార్సీపీ బలమైనటువంటి మెజారిటీతో ప్రజల మనసుల్లో స్థానాలతో పాటు అత్యధిక అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలను సంపాదించుకుంటుందని వ్యక్తం చేస్తూ ఇకనైనా ఈ ముఖ్యమంత్రి ఈ మోసకారి మాటలను మానుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.

# రైళ్లల్లో , డాగ్ స్క్వాడ్ టీంలతో ఆకస్మిక తనిఖీలు

### గంజాయి, నిషేధిత మాదక ద్రవ్యాలు రవాణా పై ప్రత్యేక దృష్టి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐ.జి ఆకే రవికృష్ణ ఉత్తర్వుల మేరకు కడప జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం రైళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కడప-రాజంపేట మార్గంలో ముంబై సి.ఎస్.టి నుండి చెన్నై ఎగ్మోర్ వెళుతున్న రైలులో కడప మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఈ.బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఈగల్, రైల్వే జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్, స్పెషల్ పార్టీ, పోలీసు, డాగ్ స్క్వాడ్ టీం లతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ జనరల్ బోగి నుండి ఏ.సి బోగీలను అన్నింటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు, అక్రమ రవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు, గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972 ఏర్పాటు చేశారని, ఈ నెంబర్ కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీలలో కడప వన్ టౌన్ ఎస్.ఐ అమర్ నాథ్ రెడ్డి, కడప రైల్వే ఎస్.ఐ సునీల్ కుమార్ రెడ్డి, ఈగల్ టీం ఎ.ఎస్.ఐ మల్లయ్య, స్పెషల్ పార్టీ, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.,

# శక్తి యాప్ సేవలు వినియోగించుకుని పోలీసు భద్రత పొందండి

**కడప క్రైమ్, మేజర్ న్యూస్ :** కడప నగరంలో శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు చైతన్య , జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ‘శక్తి’ యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత కవిద్యార్థులకు ‘శక్తి’ టీమ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకొచ్చిందని అన్నారు ‘శక్తి’ యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఐ తెలిపారు . ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను, ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు సిబ్బంది తక్షణమే సంప్రదించి ఆపదలో ఉన్న మహిళలను రక్షిస్తారని పేర్కొన్నారు, పోలీసులు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా ఎస్.ఐ శాంతమ్మ సూచించారు. కార్యక్ర మంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తనిఖీ చేసిన వై.వి.యూ రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, సీ.ఈ ఆచార్య కే.ఎస్వీ. కృష్ణారావు

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల అనుబంధ పీజీ కళాశాలల రెండో సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థుల కు పరీక్షలు శుక్ర వారం జిల్లావ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పి పద్మ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. ఎస్ వి కృష్ణారావు తో కలసి తనిఖీ చేశారు. వై వి యు పి జి కళాశాల కేంద్రాన్ని వారు పరిశీలించారు. విద్యార్థుల హాల్ టికెట్లను, వసతులను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 653 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 21 మంది గైర్హాజరైనట్లు వారు తెలిపారు. కడప ఎస్వీ పీజీ కళాశాలలో, ప్రొద్దుటూరులోని ఎస్సీఎన్ఆర్ పీజీ కళాశాలలో పరీక్షలు జరుగుతున్నాయని వివరించారు. విశ్వవిద్యాలయం నుంచి ప్రతి కేంద్రానికి అబ్జర్వర్లను పంపామని, ప్రత్యేకంగా హై పవర్ కమిటీ పరీక్షలను పర్యవేక్షిస్తుందని తెలిపారు.